నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం
26-11-2023
పేజీలు 7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## సేనానితో టీడీపీ నేతలు భేటీ



విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో నగరానికి చెందిన టీడీపీ నేతలు పలువురు భేట అయ్యారు. రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరిన తర్వాత నగరానికి మొట్ట మొదటి సారిగా వచ్చిన పవన్ కళ్యాణ్ వెంట టీడీపీ నేతలు ఉంటున్నారు. ఫిషింగ్ హార్బర్‌లో ఇటీవల బోట్లు దగ్ధం సంఘటనలో బాధితులకు పార్టీ తరపున రూ. 50 వేల చొప్పున నష్ట పరిహారం అందజేసేందుకు శుక్రవారం సాయంత్రం విశాఖకు వచ్చిన పవన్‌ను శనివారం ఉదయం ఆయన బస చేసిన హొటల్‌కు వెళ్లి కలిసారు. జనసేన మత్స్యకార భరోసా కార్యక్రమంలో బాధిత మత్స్యకారులకు ఆర్థిక సహాయం అందించడం మానవీయత ఉన్న నిర్ణయం అని ఈ సందర్భంగా టీడీపీ నేతలు కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో కలసి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిన నేపథ్యంలో ఎవరికి వారే తమ నియోజక వర్గానికి ప్రచారానికి రావాలని పవన్‌ను ఆహ్వానించినట్టు తెలిసింది. ఈ భేటీలో టీడీపీ ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ చిరంజీవి, టీడీపీ నేతలు బండారు సత్యన్నారాయణ మూర్తి, గండి బాబ్జీ, పల్లా శ్రీనివాస్, కోరాడ రాజబాబు, మాజీ బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### నావికాదళ దినోత్సవం సందర్భంగా
## ఉన్నతాధికారులతో సమీక్ష



విశాఖపట్నం క్రైమ్, నవంబర్ 25, మేజర్‌న్యూస్: నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్, కమిషనర్ వారి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో డిసెంబర్ 04 వ తేదీన బీచ్ రోడ్ నందు నిర్వహించు నావికాదళ దినోత్సవం సందర్భంగా పలువ రు నేవీ ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేవీ డే సందర్భంగా నగరానికి పలువురు

# బోట్లు దగ్ధం కేసులో ఇద్దరి అరెస్టు

### సీసీ ఫుటేజీ ఆధారంగా కేసు దర్యాప్తు-యూట్యూబర్ నానికి సంబంధం లేదు-వాసుపల్లి నాని, సత్యం కారణంగానే బోటులు దగ్ధం-వివరాలు వెల్లడించిన సీపీ రవిశంకర్-వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత



విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్ :ఫిషింగ్ హార్బర్‌లో 39 బోట్ల దగ్ధం కావడానికి కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించారు. సీసీ ఫుటేజీ ఆధారంగా వారిద్దరినీ గుర్తించడంతో పాటు అనుమానితులను కొందరిని అదుపులోకి తీసుకుని విచారించడంతో పాటు పలు సాక్ష్యాలను కూడా సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఆయన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 39 బోట్లు కాలిపోయిన ఘటనకు కారణాలను వివరించారు. ఈ అగ్నిప్రమాదంతో యూట్యూబర్ నాని (లోకల్ బాయ్ నాని)కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వాసుపల్లి నాని, అతని మామ సత్యం ఈ కేసులో నిందితులు అని వెల్లడించారు. వాసుపల్లి నాని ఫిషింగ్ బోట్లలో వంట పనిచేస్తుంటాడని, సత్యం అనే వ్యక్తి వాచ్ మన్ గా పనిచేస్తుంటాడని తెలిపారు. ఘటన జరిగిన రోజున వాసుపల్లి నాని, సత్యం సాయంత్రం 6 గంటల సమయంలో మద్యం తాగేందుకు ఫిషింగ్ హార్బర్ వద్దకు వచ్చారని, అల్లిపల్లి వెంకటేశ్ అనే వ్యక్తికి చెందిన బోటులో మద్యం తాగుతూ, చేపల వేపుడు చేసుకుని తిన్నారని వివరించారు. అయితే, మద్యం మత్తులో సిగరెట్లు తాగుతూ, వాటిని ఆర్పకుండానే పక్కనున్న బోటుపై విసిరారని, ఆ సిగరెట్లు బోటు ఇంజిన్ పై పడడంతో మంటలు చెలరేగాయని వెల్లడించారు. ఆ మంటలు నైలాన్ వలలకు అంటుకోవడంతో త్వరితంగా వ్యాపించాయని సీపీ వివరించారు. మంటలు ఉద్ధృతం అవుతుండడంతో భయపడ్డ వాసుపల్లి నాని, సత్యం అక్కడ్నించి వెళ్లిపోయారని తెలిపారు. ఆ తరువాత నుంచీ భయంతో ఎవరికీ అందుబాటులోకి రాకుండా వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో చాలామంది అనుమానితులను విచారించామని, యూట్యూబర్ లోకల్ బాయ్ నానిని కూడా విచారించామని తెలిపారు. ఎక్కువ మంది నానీ అని చెప్పడంతో లోకల్ బాయ్ నానికి ఈ వ్యవహారంతో సంబంధం ఉందేమోనని అనుమానంతో విచారించామని, అయితే ఆయనకు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని తెలియడంతో అతడ్ని విడిచిపెట్టామని సీపీ రవిశంకర్ పేర్కొన్నారు. ఈ కేసులో అసలు నిందితులైన వాసుపల్లి నాని, సత్యం పరారీలో ఉన్నారని, వారి కోసం పోలీసులు గాలిస్తున్నారని వెల్లడించారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సీసీటీవీ ఫుటేజి కీలకంగా మారింది. ఇద్దరు వ్యక్తులు బోట్లలోంచి బయటికి రావడం సీసీ కెమెరాల్లో రికార్డయింది. వారిద్దరూ వాసుపల్లి నాని, సత్యం అని పోలీసులు గుర్తించారు.

**వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత:**

బోట్ల దగ్ధం కేసులో అనుమానితులుగా పోలీసుల అదుపులో ఉన్న వాసుపల్లి నాని, సత్యంలను అరెస్టు చేయొద్దంటూ విశాఖ వన్ టౌన్ మిగతా 2లో

### సామాజిక సాధికార యాత్రతో
# పులకరించిన పెందుర్తి

### సాధికార బస్సు యాత్ర ద్వారా వైసీపీ విజయ యాత్ర: ఎమ్మెల్యే బాబూరావు
### సిఎం జగన్ రాకతో ఉత్తరాంధ్ర పండుగ చేసుకోంటుంది: అనకాపల్లి ఎంపి సత్యవతి
### బీసీలంటే బ్యాక్ బోన్ అని రుజువు చేసిన నేత సీఎం జగన్: ఎంపీ నందిగం సురేష్

పెందుర్తి,నవంబర్ 25, మేజర్‌న్యూస్ : పెందుర్తిలో వైసీపీ సాధికార జైత్ర యాత్ర ఘ నంగా జరిగింది. పెద్ద ఎత్తున హాజరైన వైసీపీ నేతలు శనివారం వేపగుంటలో వైయస్సార్ విగ్ర హానికి పూలమాలతో ముందుగా ఘన నివాళి అర్పించారు. తదుపరి భారీ బైక్ ర్యాలీ నిర్వహిం చారు. పెందుర్తిలో రూ. 8 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ సాంకేతిక కళాశాల (ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల) నూతన తరగతి గదుల ప్రయోగశాలల సముదాయాన్ని ప్రముఖుల అందరూ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు మాట్లాడుతూ తన కేబినెట్ లో 25 మంత్రులు ఉంటే 17 మంది బడుగు బలహీన వర్గాలకు అవకాశం సీఎం జగన్ కల్పించారనీ, నలుగురు బీసీ ఎస్సీ ఎస్టీ



మైనార్టీలకు డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చి, దేశ చరిత్రలో ఎవరూ సీఎం జగన్ లా సామాజిక న్యాయం చేయలేదని, చంద్రబాబు ఓటు బ్యాంకు గానే బీసీలనుచూశారనీ మిగతా 2లో

## సామాజిక భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం బ్యూరో నవంబర్ 25(మేజర్ న్యూస్): నగరంలోని 1వ డివిజన్ నందిగుడ్డి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సామాజిక భవనాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. 10 లక్షల రూపాయలతో నిర్మించిన సామాజిక భవనం స్థానికులకు ఉపయుక్తంగా నిలవగలదని అభిప్రాయం వ్యక్తం చేశారు. సామాజిక భవనం ప్రారంభోత్సవం అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే దిశగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే గడపగడపకు మన మిగతా 2లో



## మత్స్యకారుల్ని ఓదార్చేందుకు సీఎంకి ఖాళీ లేదా?

### మంత్రి గుడివాడ అమర్ అనకాపల్లికి టూరిస్టు
### తన సొంత నిధుల్ని పవన్ జాలర్లకు
### అందజేశారు: కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్ విశాఖ ఫిషింగ్ హార్బర్ భారీ అగ్ని ప్రమాదం జరిగి మత్స్యకారులు రూ. కోట్లలో నష్టపోయినా సీఎం జగన్కు జాలర్లను పరామర్శించేందుకు రాలేకపోయారని మిగతా 2లో

### నగరంలో విచక్షణారహితంగా
## పోస్టర్లు అతికిస్తే కఠిన చర్యలు
### జీవిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో వివిధ గోడలపై, బస్ స్టాప్ లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, రైతు బజార్లలో, పలు ప్రదేశాలలో బహిరంగంగా వాల్ పోస్టర్లను, కరప త్రాలను విచక్షణారహితంగా అతికించిన వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని మిగతా 2లో



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### 67 వ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలు ప్రారంభం
### ఎమ్మెల్యే అలజంగి జోగారావు



పార్వతీపురం,నవంబర్25,మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసానికి విద్యార్థుల్లో శారీరక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థుల్లో సోదర భావం పెరిగి కలుపుకోరు తను క్రీడలతోనే కలిసి వస్తాయని పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శనివారం ఉదయం సీతానగరం మండలం జోగంపేటలో ప్రతిభ పాఠశాల, కేజీబీవీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల క్రీడా ప్రాంగణంలో 67 వ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలను ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు మెలగాలని గెలుపు వాటములు ప్రధానం కాదని సూచించారు. పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ ఆశ్చర్య క్రీడా విభాగం అనాదిగా వస్తున్నదని పురాతన సాంస్కృతి సాంప్రదాయంలో కూడా విలువిద్యకు ప్రత్యేక స్థానం ఉందని అందులో భాగంగానే మన దేశంలో దీనికి ద్రోణాచార్య అవార్డును పేర్కొన్నట్లు గుర్తు చేశారు. క్రీడల్లో గాని మరే దేనిలోనైనా ప్రతి ఓటమి రేపటి గెలుపుకు తొలిమెట్టుగా ఉంటుందని అది గ్రహించి విద్యార్థులు సోదరభావంతో ఆటలను కొనసాగించాలని ద్వేష భావాలను పెంచుకోకూడదని క్రమశిక్షణ గల విద్యార్థులుగా గుర్తింపు పదాలని కోరారు. జాయింట్ కలెక్టర్ గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పోటీలను మన జిల్లాలో నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని మరింత మిగతా 2లో

## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారుల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా సెక్టార్ అధికారులను నియమించి వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘ మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. రిటర్నింగ్ అధికారులకు ఈ సెక్టార్ అధికారులు అనుసంధానమై ఉంటారని, ఒక్కొక్క రిటర్నింగ్ అధికారి కింద 20 నుంచి 30 సెక్టార్లు ఉంటాయని, ఒకో సెక్టార్ అధికారికి 10 నుంచి 15 పోలింగ్





కేంద్రాల పరిధి ఉంటుందని చెప్పారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు ఇస్తామని, సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్నీ స్వయంగా సందర్శించి వసతులను, ఓటర్లకు అనుకూలతలను పరిశీలించాలని, సమస్యాత్మక అంశాలను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే తమ పరిధిలో సోషల్, కమ్యూనిటీ, పొలిటికల్, లా అండ్ ఆర్డర్ పరిస్థితులు ఎలా ఉన్నాయో పర్యవేక్షించాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీ డీవోలు, ఎస్‌హెచ్‌వోలను ఒకరికి ఒకరు పరిచయం చేసుకోవాలని, గ్రామాల్లో మిగతా 2లో

## రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీయే అధికారం చేపడుతోంది

### - పార్టీ చేరికల సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యకుడు కిమిడి నాగార్జున
### - తెలుగుదేశం పార్టీలోకి చేరిన 50 వైసీపీ కుటుంబాలు

విజయనగరం బ్యూరో, నవంబర్ 25, మేజర్‌న్యూస్ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీయే అధికారం చేబడుతోందని టీడీపీ జిల్లక్ అధ్యక్షుడు, చీపురుపల్లి నియోజకవర్గం ఇచ్చార్జి కిమిడి నాగార్జున అన్నారు. శనివారం రాత్రి వై. సీ. పీ ని విడచి మెరకముడిదాం మండలం పెద్ద పూతిక వలస, చిన్న పూతిక వలస గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాల వై.సీ.పీ కార్యకర్తలు నాగార్జున ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలను చీపురుపల్లిలోని టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కి రోజు,రోజు కి ఆదరణ పెరుగుతోందన్నారు. టీడీపీ దాటికి వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగా టీడీపీ లోకి చేరిన కార్యకర్తలకు,వైసీపీ మిగతా 2లో



### నావికాదళ దినోత్సవం సందర్భంగా
## ఉన్నతాధికారులతో సమీక్ష

(మొదటి పేజీ తరువాయి

పర్యటన భద్రతకు అవసర మైన అధికారులు, సిబ్బంది కోసం, సభ ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రాంతాలు, వి.ఐ.పి కాన్వాయ్‌లు, వాటిని నిలిపే ప్రాంతాలు, అధికారులు, సిబ్బం ది వసతి ఏర్పాట్లు తదితర అంశాలు చర్చించారు. ఈ సమావేశంలో సి.పి తో పా టుగా డీ.సీ.పీ-1(ఎల్ అండ్ ఓ) కే. శ్రీనివాసరావు , డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) కె.ఆనంద రెడ్డి , నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఇతర అధికారులూ పాల్గొన్నారు.

## మత్స్యకారుల్ని ఓదార్చేందుకు సీఎంకి ఖాళీ లేదా?

(మొదటి పేజీ తరువాయి

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ప్రశ్నించారు. రాజమండ్రి, కాకినాడ వస్తుంటారు గానీ తమ జీవితాల్నే కోల్పోతున్న జాలర్లను పరామర్శించేందు కు రావడం లేదంటే అర్థం చేసుకోవచ్చున్నారు. ఒక్క జెట్టీ కూడా నిర్మించలేని, నాలుగున్నరేళ్లగా మత్స్యకారుల జీవితాల్లో వైసీపీ ప్రభుత్వం వెలుగులు నింపలేదని, అవన్నీ జనం ప్రశ్నిస్తారనే సీఎం జగన్ విశాఖ రాలేదని మూర్తి యాదవ్ దుయ్యబట్టారు. పవన్ రాక కోసం గంటల తరబడి మత్స్యకారులు నిరీక్షించారని, వారంతా పవన్ కల్యాణ్ మద్దతు కోరు కున్నారని, ఆయన తన సొంత నిధుల నుంచి సాయంగా ఒక్కో బోటు యజ మానికి రూ.50వేల చొప్పున చెక్కులు అందజేసి వారి మనసుల్ని పవన్ గెల్చుకున్నారని స్పష్టం చేశారు.

ఎవరు టూరిస్టో అందరికీ తెలుసు

చంద్రబాబు, పవన్ కల్యాణ్లు విశాఖకు టూరిస్టులుగా వస్తున్నారని ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించడాన్ని మూర్తి యాదవ్ ఖండించారు. ప్రభుత్వ అతిథి గృహాన్ని మంత్రి అమర్ తన గెస్ట్ హౌస్ వాడుకుంటున్నారని, కేవలం ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించేందుకే తప్ప ఎలాంటి సమీక్షలూ జరపడం లేదని విమర్శించారు. ఆయన మిందిలో ఉంటున్నారో, అనకాపల్లిలో ఉంటున్నారో తెలియడం లేదని, అనకాపల్లికి ఆయనో టూరిస్టు అంటూ ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఉపాధి కోసం గానీ, పరిశ్రమల ఏర్పాటు కోసం గానీ అమర్ ప్రయత్నించాలని కోరారు. పవన్ కల్యాణ్ పర్యటనను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పవన్ రాక సందర్భంగా జర్నలిస్టులకు అసౌర్యం కలిగిన మాట వాస్తవమేనని, మత్స్యకారులు గంటల తరబడి నిరీక్షిస్తున్నందు వల్లే పవన్ కాన్వాయ్ తొందరగా వెళ్లిపోయిందని, జరిగిన అసౌకర్యానికి జనసేన తరఫున మనస్పూర్తిగా జర్నలిస్టులకు క్షమాపణలు తెలుపుకొంటున్నామని మూర్తి యాదవ్ స్పష్టం చేశారు. ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు. పవన్ను చూసి జగన్ ఉలిక్కి పడుతున్నారని, తెలంగాణా ఎన్నికల్లో బిజీగా ఉన్నా ఆయనొచ్చి మత్స్యకారుల్ని పరామర్శించారన్నారు. జగన్కు మాత్రం ఓటుబ్యాంకుగా తప్పితే జనం బాగోగులు చూసే మనసు లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ తీరుపైనా ఆయన దునుమాడారు. కార్యక్రమంలో చోడవరం జనసేన ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు, స్థానిక నేతలు కొల్లూరి రూప తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీయే అధికారం చేపడుతోంది

(మొదటి పేజీ తరువాయి

నాయకుల నుండి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కాపాడుకుంటామన్నారు. తాను అన్ని వేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ తరఫున వెన్నుదన్నుగా నిలుస్తానని భరోసానిచ్చారు. నాగార్జున సమక్షంలో టీడీపీ లోకి చేరిన వారిలో బూరాడ శంకరరావు,జమ్ము భీమినాయుడు,దాసరి గోవిందరావు,బూరాడ శ్రీను,బూరాడ భాస్కర రావు,కలిగి శంకరరావు,బూరాడ నాగరాజు,కలిగి జగ్గునాయుడు,కలిగి రామారావు,జమ్ము వెంకినాయుడు, ఇజ్జురోతు అప్పలనాయుడు,దాసరి అన్నంనాయుడు,కాగాన శ్రీను,కనిమెరక లక్ష్మునాయుడు,ఒళ్లూరి నవీన్,బూరాడ రామకృష్ణ,బూరాడ రాము,కలిగి శ్రీను,దాసరి శ్రీను,జమ్ము సిమ్మి నాయుడు,బూరాడ సంతోష్, కలిగి నవీన్,జమ్ము వెంకట్రావు,కొడిసి కనకరాజు,జమ్ము అప్పలనాయుడు,జమ్మూ రాము నాయుడు,కలిగి శ్రీనివాసరావుజమ్మూ చినరామనాయుడు,కలిగి గణపతరావు,జమ్ము నాగార్జున లు ఉన్నారు.ఈకార్యక్రమంలో మెరకముడిదాం మాజీ ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు, పార్టీ నాయకులు కెంగువ ధనుంజయ,జమ్ము శంకరరావు, పిన్నింటి సన్యాసి నాయుడు,ముదునూరు కృష్ణరాజు,ఆవాల అప్పలనాయుడు,ముల్లు రమణ, కోరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి



విజయనగరం క్రైమ్ నవంబర్25,మేజర్‌న్యూస్:విజయనగరం పట్టణంలోని అపెక్స్ జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య స్కూల్ మరియు సిటీ బస్టాండు వద్ద ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజు నవంబరు 25న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక గారిఆదేశాలతో కళాశాలు, స్కూల్స్ వద్ద స్కూలు పిల్లలను తీసుకొని వచ్చే ఆటో డ్రైవర్లుకు, సిటీ బస్టాండు వద్ద ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజు కౌన్సిలింగు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజు మాట్లాడుతూ- ఆటో నడిపే సమయంలో తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, వాహనాలకు రికార్డులు, ఇన్సూరెన్సు మరియుఇతర రికార్డులు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పరిమితికి మించి పిల్లలను ఆటోల్లోకి అనుమతించవద్దన్నారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని, ఏదైనా కారణంతో ప్రయాణికులు విలువైను వస్తువులు,బ్యాగులను వాహనాల్లో మరిచిపోతే, తిరిగి వారికి అప్పగించేందుకు వాటిని పోలీసులకు అందజేయాలన్నారు. అతివేగంతో వాహనాలను నడపవద్దని, ప్రమాదాలకు బాధ్యులు కావద్ద ని ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజుఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబులు శ్రీనివాసరావు మరియు ఇతర ట్రాఫిక్ సిబ్బందిపాల్గొన్నారుజి

## మహిళలు, బాలికలపై హింసను నిరోధించడానికి కృషి చెయ్యాలి




భీమునిపట్నం,నవంబర్ 25,మేజర్ న్యూస్ : మహిళలు, బాలికలపై హింసను నిరోధించడానికి కృషి చెయ్యాలి అని సిఫ్‌ట్రస్ట్ అధ్యక్షురాలు డాక్టర్ శశిప్రభ కోరారు. మహిళలు, బాలికలపై హింసను నిరోధించడానికి ఏర్పాటు చేసిన ప్రపంచ దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలోని పెందుర్తి జూనియర్ కళాశాలలో, కొయ్యూరు, కోటవురట్ల మండలాల్లో విభిన్న అవగాహన కార్యక్రమాలు శనివారం విద్యార్థులతో నిర్వహించామన్నారు. ఆమె విశాఖపట్నం లో కలిసిన విలేఖరులతో మాట్లాడారు. ప్రధానంగా విశాఖ నగరంలో

చింతపల్లి మండలం లంబసింగి, తాజంగి. డౌనూరు, కొయ్యూరు మండలం గోపవరం, రొబ్బశింగి మూలపేట ఆదివాసీ బాలికల ఉన్నత పాఠశాలలో, కోటవురట్ల బాలికల వసతి గృహం లో, జల్లూరు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలతో విభిన్న కార్యక్రమాలు నిర్వహించాం అన్నారు. బాలికలు, మహిళలు అత్యంతగా శ్రద్ధ చూపించారని పేర్కొన్నారు.

## బోట్లు దగ్ధం కేసులో ఇద్దరి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్ వద్ద వారి బంధువులు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఫిషింగ్ హార్బర్ బోట్ల ప్రమాదం కేసులో అనుమానితులను విడిచి పెట్టాలంటూ బంధువుల ఆందోళన చేపట్టారు. వాసుపల్లి నాని, సత్యం ప్రమేయం లేకుండానే అరెస్టు చేశారంటూ వారి బంధువులు ఆవేదన చెందుతున్నారు. ఘటన సమయంలో అసలు వాళ్లు అక్కడ లేరని తప్పుడు సాక్ష్యలతో అరెస్ట్ చేసారని మండిపడుతున్నారు. ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్ను ముట్టడించేందుకు మత్స్యకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో పోలీసులకు, మత్స్యకార మహిళలకు మధ్య తోపులాట జరిగింది. అప్రమత్తమైన పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండడంతో ఆందోళనకారులను పోలీసు వాహనంలో ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు.

### సామాజిక సాధికార యాత్రతో
## పులకరించిన పెందుర్తి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.గతంలో బీసీల తోకలు కట్ చేస్తామని చంద్రబాబు బెదిరించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ బీసీలను చంద్రబాబు దారుణంగా అవమానించారనీ, బీసీలను సీఎం వైఎస్ జగన్ గౌరవించి, నామినేట్ పదవులు పనుల్లో బడుగు బలహీనర్గాలకు పెద్ద పీట వేస్తూ, బడుగు బలహీనర్గాలకు పక్షపాతి సీఎం జగన్ అని తెలిపారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ స్వతంత్ర దేశ చరిత్ర లో ఎన్నడు సీఎం వైఎస్ జగన్ పాలనలో జరిగినట్లు సామాజిక సాధికారత జరగలేదని, అంబేడ్కర్ పూలే అశయాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్పీసీ కి బీసీలు వెన్నెముక అని, సామాజిక సాధికార యాత్ర కు విశేషమైన ఆదరణ లభిస్తుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి , పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజు ఆధ్వర్యంలో, జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్, ,, చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కర్ణం ధర్మశ్రీ, ఎంపీలు నందిగం సురేష్ , సత్యవతి, పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, ఎమ్మెల్యేలు గణేష్, గొల్ల బాబు రావు, ఎమ్మెల్సీలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

(మొదటి పేజీ తరువాయి

విజయవంతంగా నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. డీఈవో, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎన్, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు దాదాపు 700 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని 14,17,19 సంవత్సరాలలో విభాగాలతో క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన 14 సంవత్సరాల పైబడిన విద్యార్థులందరికీ పోటీలో పాల్గొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆచరి పోటీలను జిల్లా చీఫ్ కోచ్ వెంకటేశ్వరరావు, బీడీలు పీఈటీలు ఎం వాసుదేవరావు, డిటి గాంధీ, మజ్జి రామకృష్ణ నిర్వహించగా కార్యక్రమంలో జడ్పిటిసి బాబ్జి సర్పంచ్ సింహాచలం, ఎంఈఓ లు సూర్యదేముడు వెంకటరమణ ప్రిన్సిపాల్ లు కే. ఈశ్వరరావు, పి వెంకటరమణ, జె సంధ్య క్రీడాకారులు వారి తల్లిదండ్రులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల.

(మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు సామాజిక భవనం ఏర్పాటు చేస్తే మంచిదని కోరారన్నారు. వెంటనే స్పందించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించి సామాజిక భవన నిర్మాణానికి చొరవ చూపారని అన్నారు. నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరగడం వల్ల ఎంతో ఆకర్షణయంగా కనిపిస్తోందన్నారు. మరల శాసనసభ్యులుగా కోలగట్లను గెలిపించినట్లయితే నగర అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్ మాట్లాడుతూ తమ డివిజన్ గతం కంటే ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రజలు ఏ సమస్య చెప్పినా వెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు ముచ్చు శ్రీనివాసరావు, ముద్దాడ మధు, డివిజన్ ఇంచార్జ్ దాసు తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో విచక్షణారహితంగా
## పోస్టర్లు అతికిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి

జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జివిఎంసి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎకో-వైజాగ్ కార్యక్రమంలో భాగంగా ఎకో క్లీన్ నేపధ్యంలో విశాఖ నగరాన్ని పరిపూర్ణ నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. జి-20 సదస్సులో నగరములో గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడంతోపాటు నగరాన్ని సుందరకిరించడం జరిగిందని, వాటిపై మత ప్రచారమైన, దైవ సంబంధమైన, వాణిజ్యపరమైన , విందు వినోదపరమైన ప్రకటనలను , పెయింటింగ్ లతో, పోస్టర్లను అతికించినట్లయితే నగరం అపరిశుభ్రమవుతుందని, ప్రపంచంలోనే విశాఖ నగరానికి ఒక ప్రత్యేక గుర్తింపు వుందని, ఆకర్షణీయ నగరాలలో విశాఖ ఒకటని, ఎంతోమంది పర్యాటకులు, సందర్శకులు నగరానికి వస్తూ ఉంటారని వారందరికీ ఆహ్లాదం కల్పించే బాధ్యత నగర వాసులందరిపై ఉందన్నారు. పోస్టర్లు అతికించే సంస్థలు, సినిమా డిస్టబూటర్లు, వాణిజ్య సంస్థలు, మతపరమైన సంస్థలు, సంబంధించిన వారు ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయంలో , రైతు బజార్లలో, బహిరంగ ప్రదేశాలలో ,ఖాళీ స్థలాలలో ఎటువంటి పోస్టర్లను అతికించరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి

రాజకీయ పక్షాలతో సమావేశాలు నిర్వహించి సమస్యలపై చర్చించాలన్నారు. ఎన్నికలకు ఎలక్టోరల్, ఈవీఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఎన్నికలనూ కొత్తగానే చూడాలని, ఏ దశలోనూ తప్పిదాలకు ఎటువంటి ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల నిర్వహణపై సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించారు. శిక్షణకు 139 అధికారులకు గాను 21 మంది గైర్హాజరయ్యారని వారంతా ఈనెల 28వ తేదీన జరిగే శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని కలెక్టర్ కోరారు.మాస్టర్ ట్రైనీ జయ దేవి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, ఆర్డీవో సిహెచ్. రంగయ్య ఎన్నికల నిర్వహణ అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పలువురి అనుమానాలు నివృత్తి చేశారు. అనంతరం ఈవీఎంల ద్వారా ఓటింగ్ విధానాన్ని వివరించారు.శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, శ్రీకాకుళం, నరసన్నపేట, ఆమదాలవలస, ఎచ్చర్ల నియోజకవర్గాలకు ఎన్నికల విధుల కోసం నియమితులైన సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు హాజరయ్యారు.

## రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం - జనసేన కూటమి అఖండ విజయం

### - జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ భేటీ

విశాఖపట్నం,నవంబర్ 25, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన రాబోయే జన్మదినం అంటే డిసెంబర్ 21వ తేదీన జైలులో జరుపుకుంటారని.. శనివారం మధ్యాహ్నం హోటల్ నోవోటల్ విశాఖపట్నంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తెలిపారు. ఎందుకంటే రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా.. వలంటీర్ల సాయంతో తొలగించిన ముఖ్యమంత్రి ప్రధాన సూత్రధారుడని రామ్ ఆరోపించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలలో ఓడిపోతానని భయం పట్టుకుందన్నారు. ఈ నేపథ్యంలోనే ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారో వారిని వాలంటీర్ల సాయంతో గుర్తించి వారి ఓట్లను తొలగించాలన్నారు. ఈ దుస్థితి ఒక్క విశాఖపట్నంలోనే లేదని.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జరగాయని రామ్ తెలిపారు. జిల్లా ఎలక్ట్రోల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు కూడా ఓట్ల తొలగింపు స్కామ్ లో భాగస్వాములేనని ఆరోపించారు. ఈ పరిస్థితులలో రాష్ట్రంలో మొత్తం ఓట్లు అన్నింటిని రద్దుచేసి.. నూతనంగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని తెలిపారు. కాగా ఓట్ల తొలగింపు అక్రమాలకు సంబంధించి.. తన వద్ద సాక్షాధారాలు ఉన్నాయని, వాటిని రాష్ట్రపతికి మాత్రమే అందజేస్తానన్నారు. ప్రజలను మోసానికి ద్రోహానికి గురిచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సెక్షన్ 124 ఎ, సెక్షన్ 409 ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

వైయస్ జగన్ ప్రభుత్వానికి రాజ్యాంగం, న్యాయస్థానాల పై గౌరవం లేదు

ఇదిలా ఉండగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాజ్యాంగం అన్నా, న్యాయస్థానాలు అన్నా ఏ మాత్రం గౌరవం లేదని ఆరోపించారు. ఒకవైపు



విశాఖలో రాజధాని తరలింపు కార్యకలాపాలు చేపట్టవద్దని న్యాయస్థానం స్పష్టం చేసినా.. వైయస్ జగన్ బేఖాతరు చేశారన్నారు. ఈ క్రమంలోనే ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తామంటూ.. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ అధికారులు విశాఖ చేరుకునే విధంగా ప్రత్యేక జీవో విడుదల చేశారన్నారు. ఇన్నాళ్లు విశాఖ పై లేని ప్రేమ మరో నాలుగు నెలల్లో ఎన్నికల్లో వస్తున్న నేపథ్యంలో ఇప్పుడే పుట్టుకొచ్చిందా అని రామ్ ప్రశ్నించారు. ఇది ఏమైనాపప్పటికీ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం - జనసేన కూటమి అఖండ విజయం సాధిస్తుందని.. తద్వారా వైయస్ జగన్ దుర్మార్గ పాలనకు తెరపడుతుందన్నారు.

## నేడు తోలేల ఉత్సవం, 27న అనుపుఉత్సవం





భీమునిపట్నం,నవంబర్ 25,మేజర్ న్యూస్ : భీమిలి జోన్ 3వ వార్డు ఎగువపేట గ్రామం మత్స్యకారుల ఆరాధ్యదైవం శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవాలు ఎగువపేట గ్రామాభివృద్ధి సేవాసంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సహాయసహకారంతో ఈనెల 26 నుండి 29 వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామాభివృద్ధి సంస్థ కమిటీ వారు అన్నారు. శనివారం స్థానిక పోలమాంబ ఆలయం ప్రాంగణంలో విలేకరులతో సమావేశం గ్రామాభివృద్ధి సేవాసంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండుగ జరిగిన విధంగా ఈ పోలమాంబ అమ్మవారి పండుగ కూడా ఘనంగా నిర్వహించ నున్నట్లు చెప్పారు. 26 న ఉదయం 8 గంటలకు అమ్మవారిని కలశాలతో ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారనీ తెలిపారు.ఆదివారం సాయంత్రం తోలేళ్ళ పండుగ,అదేవిధంగా 27 న సాయంత్రం 6 గంటలకు అనుపోత్సవం జరుగుననీ అన్నారు. అదే విధంగా 27 న డాన్స్ టు డాన్స్,28 న సినీ హంగామా, 29 న సినీ హంగామా స్టేజ్ ప్రోగ్రాం లు జరుగుననీ తెలిపారు.అదేవిదంగా అమ్మవారి ఊరేగింపులో, స్టేజ్ కార్యక్రమంలో ఎటువంటి అవాంతరాలు జరుగకుండా పోలీస్ వారికి తగిన సూచనలు ఇవ్వవలసిందిగా ఎమ్మెల్యేని కోరామని ,దాంతో ఎమ్మెల్యే చొరవతో పండగకు ఎలాంటి అవాంతరాల సంఘటనలు జరగకుండా పండుగ జరిగేవిధంగా ఉంటుందని తెలిపారు. అమ్మవారిని దర్శించుకొనుటకు రావలసినదిగా ఎమ్మెల్యేకి ఆహ్వానం ఇచ్చామని, తప్పకుండా దర్శనం చేసుకొనుటకు వస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంటా నూకరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు, గౌరవ అధ్యక్షులు మైలపిల్లి షణ్ముఖరావు, మైలపిల్లి లక్ష్మణరావు, కుల పెద్ద వాసుపల్లి గర్గయ్య, అల్లిపిల్లి అప్పారావు, వాసుపల్లి ఎల్లాజీ, కారి చిన్నారావు, బుడ్డా రాజు, ఉమ్మిడి మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## 1.వ వార్డులో జగనే ఎందుకు కావాలి



తగరపువలస, నవంబర్ 25, మేజర్‌న్యూస్: .అనే పబ్లిక్ సమావేశం శ్రీ నగర్,,గాంధీ భొమ్మ సెంటర్ లో 8,9,వార్డుల ప్రెసిడెంట్ లు పందిరి విజయ కుమార్,,తమ్మిన నరసింగరావు ,,ఏర్పాటు చేశారు ...ఈ సభ కు ముఖ్య అతిథి గా భీమిలి శాసన సభ్యులు,, మాజీ మంత్రి వర్యులు,, ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యి మాట్లాడారు...మీకు న్యాయం జరిగింది జగనన్న పరిపాలన బాగుంది అంటే నే ఓటు వేయండి...అని అడిగారు...అలాగే ఎలక్షన్ ముందు అన్ని పార్టీలు ఒకటయ్యి కళ్ళ బొల్లి కబుర్లు చెప్పి మాకు ఓటు వేయండి అని అడుగుతారు అన్నారు... ఒక్కసారి జగనన్న సంక్షేమ పథకాలను ,,మనం ఎంత లబ్ది పొందామో గుర్తు పెట్టుకోవాలి అన్నారు...2024 ఎలక్షన్ లో జగనన్నకు ,,ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ గారు కి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు...ఆ తరువాత కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు గారు తో పాటు పలువురు నాయకులు కివార్డు ప్రెసిడెంటు లకి సన్మానం చేశారు...జై జగన్ ..జై..అవంతి ...అని నినాదాలతో సభను హోరెత్తించారు....

## ఘనంగా ముగిసిన స్కౌట్ శిక్షణ శిబిరం




మద్రిపాలెం,నవంబర్ 25,మేజర్‌న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈ వో ) చంద్రకళ ఆదేశాల మేరకు భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ విశాఖ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్రిపాలెం ఎస్సీ రైల్వే హైస్కూల్ నందు తృతీయ సోపాన్ ట్రైనింగ్ క్యాంపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.విశాఖ జిల్లా కార్యదర్శి రొక్కం మధుసూదన్ రావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ స్కౌట్ క్యాంపును ఉద్దేశించి మధుసూదన్ రావు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ స్కౌట్ క్యాంపుకు వివిధ పాఠశాలల నుండి సుమారు 75 మంది స్కౌట్ విద్యార్థులు పాల్గొన్ని భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జెండా వందనం,ఫ్లగ్ పోల్ నిర్మాణం, టెంటు ఫిక్సింగ్, స్వచ్ఛభారత్, డ్రాయింగ్, పాటలు, తో పాటు వివిధ సంస్కృతి కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి క్యాంపు పర్యవేక్షణ అధికారిగా బి శివ నాగిరెడ్డి పాల్గొన్ని జెండావందనం చేస్తూ,జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించిన అనంతరం ఆయన స్కౌట్ విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణా తరగతులు ఇస్తూ సంస్కృతి సాంప్రదాయాల కూడిన ఆట, పోటీలను నిర్వహించడం జరుగుచున్నది.ఈ తృతీయ సోపాన్ క్యాంప్ శిక్షణ అధికారిగా దాసరి వేణుగోపాల వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా అసోసియేషన్ కోశాధి కారి వేగోటి త్రినాధరావు, చైర్ పర్సన్ మారుతి హరీష్ కుమార్, ఏ ఎస్ ఓ సి అహ్మద్ షరీఫ్, డి ఒ సి ఎస్. వి రమణ, దేసయ్య, స్కౌట్ మాస్టర్లు యు వి ఎస్ ప్రసాద్, కోటేశ్వరరావు మిశ్రా, ఎం దేముడు నాయుడు,సి హెచ్ చిన్నమ్ములు, పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌తో కోరాడ భేటి!



ఆనందపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్ : విశాఖకు విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను టిడిపి భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజ బాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నోవాటెల్ హోటల్ లో ఆయనను కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై వారిద్దరూ కాసేపు చర్చించి సమాలోచనలు చేశారు.

## నేడు శ్రీ రాధాకృష్ణుల మహోత్సవము వేడుకలు



భీమునిపట్నం, నవంబర్ 25, మేజర్ న్యూస్ : భీమునిపట్నం నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సముద్ర తీరం దగ్గర గల గోకుల్ పార్కు వద్ద గల శ్రీ రాధాకృష్ణుల ఆలయం నందు శ్రీశ్రీశ్రీ రాధాకృష్ణ మహోత్సవ వేడుకలు ,పాలు ,పెరుగు యదుమేళ ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ రాధాకృష్ణ ఉత్సవ ఆహ్వాన కమిటీ ప్రతినిధులు తెలిపారు. శనివారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాధా కృష్ణుల మహోత్సవములు జరుగుతుందనీ , ముందు శ్రీశ్రీశ్రీ రాధాకృష్ణుల కలశ ప్రతిష్ఠ మహోత్సవములు జరిపించుటకు నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఉత్సవంలో స్వామి పూజ, సేవగరిడీలు, సాము గరిడీలు,గ్రూఫ్ డాన్సులు,సన్నాయి మేళతాళాలు, కనులు మిరిమిట్లు గొలిపే బాణసంచాలతోకృష్ణ భగవానుని పండుగ జరిపించునున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమారాధన జరుగుతుందనీ చెప్పారు. ఈ పండుగలో ఎమ్మెల్యే,జివిఎంసి మేయర్,ఎంపిలు,ఎమ్మెల్యే లు తదితరులు పాల్గొంటారనీ చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గోవాలనీ కోరారు.ఈ సందర్బంగా గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సమావేశంలోకమిటీ ప్రతినిధులు యలమంచిలి సూర్యనారాయణ, అక్కరమాని వెంకటరావు ,గుడ్డాల ఎల్లయ్య పిన్నింటి వెంకటరమణ, అక్కరమాని రామునాయుడు, బమ్మిడి సూర్యనారాయణ, లొడగల రమణ , మొల్లి లక్ష్మణ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ




ఆనందపురం, నవంబర్25, మేజర్‌న్యూస్ :19వ డబ్ల్యు కే ఐ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ల వింగ్ షాటో ఖాన్ కరాటి విద్యార్థులు పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు మెడల్ సాధించారు.అక్కయ్య పాలెం పోర్టు స్టేడియంలో జరిగిన 19 వ డబ్లు, కే.ఇ కరాటి ఛాంపియన్షిప్లో ఆనందపురం వింగ్ షోటో ఖాన్ కోచ్ టి. సాయి కుమార్ ఆధ్వర్యంలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారుఐదవ సంవత్సరం క్యాటగిరి లో టీ .సాత్విక్ ఆరవ సంవత్సరం క్యాటగిరిలో కుప్ప రేవంత్, తొమ్మిదవ సంవత్సరం కేటగిరిలో కోరాడ చక్రి ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.12వ సంవత్సరం క్యాటగిరిలో జి దీక్షిత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ పతకం సాధించారు.విద్యార్థులు కరాటీ పోటీలలో పథకాల సాదించడంతో కోచ్ సాయికుమార్ విద్యార్థి తల్లిదండ్రులు కోరాడ శ్రీనివాసరావు కుప్ప రాజశేఖర్, రామలక్ష్మి ముడసల శ్రీనివాసరావు గ్రామస్తులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌ని కలిసిన టీడీపీ నేతలు



భీమునిపట్నం, మేజర్ న్యూస్, నవంబర్ 25: విశాఖపట్నం నవోటెల్ కి విచ్చేసిన జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అలాగే విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వారితోపాటు మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ, ప్రస్తుత శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, రామకృష్ణబాబు, ఎమ్మెల్సీలు, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్చార్జిలు, తాళ్లవలస ఎంపీటీసీ కోరాడ రమణ పాల్గొనడం జరిగింది.

## 27,28 తేదీలో కార్మిక, రైతు మహా ధర్నాకు తరలిరండి

**అచ్యుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:**నవంబర్ 27 ,28 విజయవాడలో జరిగే కార్మిక, రైతు మహా ధర్నాకు తరలిరావాలని ఈరోజు అచ్చుతాపురం సెజ్ లో విస్తృత సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులు, ప్రజలకు దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తుందని ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపడమే మార్గం అని కొత్తగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికరంలోకి వచ్చే ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు పెరగాలని 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను యజమానులకు బానిసలుగా మారుస్తుందని కార్మికులకు నెలకు 26,000 వేతనం ఇవ్వాలని జరిగే మహాధర్నాలో కార్మికులు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు రైతులు పోరాటానికి తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలు మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆ సందర్భంలో కనీసం మద్దతు ధర కల్పిస్తామని విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు వెనక్కి తీసుకుంటామని చేసిన వాగ్దానాలు నేటికీ నెరవేర్చలేదు నిరుద్యోగం పెరిగి ఉద్యోగాలు కోల్పోవడం అధిక ధరలు వంటి సమస్యలు కార్మికులు రైతులు ఎదుర్కొంటున్నారని పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల ను



లేబర్ కోడ్ ల రూపంలో కాలరాస్తుందని పెట్టుబడులు దారుల ప్రయోజనాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచుతున్నాయని వెట్టి చాకిరి చేయిస్తారని ఇటువంటి విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష టిడిపి మద్దతు ఇవ్వడం రాష్ట్ర ప్రజలకు, కార్మికులు రైతులకు నష్టదాయకమని ఇటువంటి విధానాలపై జరిగే మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సత్తిబాబు, ఎల్ .నరసింహారావు, గణేశు నానాజీ, రాము తదితరులు పాల్గొన్నారు.

## అవసోమవరంలో ఎపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం



**అచ్యుతాపురం నవంబర్ 25 మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా అచ్యుతాపురంమండలం అవసోమవరం లో జగన్ ఎందుకు రావాలి అనే కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు దేశం శెట్టి శంకరావు చేతులు మీదుగా పార్టీ జెండా ఎగరవేసారు ఈ కార్యక్రమం లో జెడ్పీ టీసీ సభ్యులు లాలం రాము కో జెడ్ పి టి సి నర్మల కుమార్ ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు,పిన్నం రాజు వాసు, అవసోమవరం గ్రామ సర్పంచ్ కోల అప్పలరాజు %డ% నాగమని అవరాజం పార్టీ అధ్యక్షులు, తేటకల్ శ్రీను వైసు సర్పంచ్ పిల్లి సత్తిబాబు కోళ్ల భాస్కరరావు స్థానిక నాయకులు, గృహ సారధులు , వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హిందీ పరీక్షల్లో ఉత్తీర్ణ సాదించిన విద్యార్థులు



అచ్యుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: హిందీ ప్రచారసభ హైద రాబాదు బోర్డు వారు గత సెప్టెంబర్ నెలలో హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హిందీ పరీక్షల్లో హరిపాలెం విద్యార్థులు, పెదపాడు హైస్కూల్ విద్యార్థులు సుమారు 112 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 110 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రథమ శ్రేణిలో విజయం సాధించారు. ఈ సంవత్సరం కూడా హిందీ విశారద పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర వ్యవస్థాపక్ షేక్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పాద రవి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు .

## స్వామిలకు, బావనీలకు నిత్య అన్నదానం



**అచ్యుతాపురం నవంబర్ 25 మేజర్ న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో వెలసిన యున్న శ్రీ చోడమాంబిక అమ్మవారు ఆలయం వద్ద స్వామిలకు బావనీలకు నిత్య అన్నదానం కార్యక్రమం కొనసాగుతోంది, చోడపల్లి స్వామిలు ఆధ్వర్యంలో ఈ అన్నసమారాధన ఈకార్యక్రమం ఇప్పటికే సుమారుగా 20 రోజులనుండి స్వాములకు, బావనీలకు నిత్య అన్నదానం కార్యక్రమం కొనసాగుతోందని.కాకి నూకరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురు స్వామిలు లావేటి లీల మోహన్ రావు, పాట్నాల భీమేశ్వర రావు, కాకి అవుతారంతో పాటు పీఠం స్వామిలు అందరూ ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఏకాదశీ దీపారాధన



**అచ్యుతాపురం నవంబర్ 25 మేజర్ న్యూస్:**.కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా గురువారం ఉదయం 6 గంటల నుండి శుక్రవారం ఉదయం 6 గంటల వరకుహరి ఓం నమః శివాయ ఓం నమో నారాయణాయ "లిఅనే మంత్రాన్ని ఏకధాటిగా 24 గంటలు భక్తి శ్రద్ధలతో పఠించారు."సమరసతా సేవా ఫౌండేషన్"సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున పాలకడలిలో యోగనిద్రకు ఉపక్రమించిన శ్రీమహావిష్ణువు కార్తిక ఏకాదశి రోజునే మేల్కొంటాడని పురాణ కథనం.కార్తికశుద్ధ ఏకాదశికి ఉత్థాన ఏకాదశి అని పేరు కూడా ఉన్నదితొలి ఏకాదశి రోజున శయనించిన శ్రీమహావిష్ణువు ఈ ఏకాదశి రోజునే యోగనిద్ర నుంచి మేల్కొనే రోజు కాబట్టి ఇది ఉత్థాన ఏకాదశి అయ్యింది.ఈ కార్తీక శుద్ధ ఏకాదశి మహత్యం గురించి బ్రహ్మదేవుడు నారదుని తో సంబాషనలిస్కందపురాణంలో కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఆడారి త్రీనాద్ ,గ్రామ సర్పంచ్ దొడ్డి కృష్ణ,బుజ్జి భాస్కరరావు, గోవింద, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా సిరిదెల్ల శ్రీనివాస్

**అచ్యుతాపురం, నవంబర్ 25, మేజర్ న్యూస్:**.యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అదేశాలతో రాంబిల్లి మండలం వెల్చురు కు చెందిన శ్రీనివాస్ ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్యులు జారీ చేసింది..చిన్న తనం నుండి రాజకీయాల్లో చురుకుగా ఉంటూ 2006 లో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా 2012లో రాంబిల్లి కో ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గా.. లో రాంబిల్లి మండల కాపు సంక్షేమ సంఘ జనరల్ సెక్రటరీ గా.. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గా పదవులు నిర్వహించడంతో పాటు వైస్సార్సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో ప్రభుత్వం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఉత్తర్యులు జారీ చేసింది.

## శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్న సంతర్పణ కార్యక్రమం



**అచ్యుతాపురం, నవంబర్ 25, మేజర్ న్యూస్:**అచ్చుతాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆల యంలో ప్రతి శనివారం జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం గొల్లి సతీష్ రమాదేవి దంపతులు సహకారంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ఓటర్‌గా నమోదు చేసుకోవడం పై అవగాహన కార్యక్రమం



పాయకరావుపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ఓటర్ గా నమోదు చేసుకోవడం పై పాయకరావుపేట డి.టి కే.నూకరాజు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు,రెవిన్యూ,పోలీస్,సచివాలయ సిబ్బంది పాల్గొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటు నమోదు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు,ఎస్.ఐ జోగారావు,రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పైపు లైన్ పనులను ఆపాలని మత్స్యకారులు ఆందోళన



పాయకరావుపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్:పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థాలను సముద్రంలోకి వదిలేందుకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనులను ఆపాలని శనివారం రాజవరం, గజపతినగరం గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. కాకినాడ జిల్లా ఎస్.ఈ.జెడ్ లో ఉన్న పరిశ్రమల వ్యర్థాలను వదలడానికి ఇక్కడ సముద్రం తీరం వద్ద పైప్ లైన్ ఏర్పాటు చేయడం ఏమిటనే ప్రశ్నించారు.పైప్ లైన్ పనులు ఆపకుంటే మత్స్యకారులంతా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.పైప్ లైన్ ఏర్పాటు చేయడం వల్ల సముద్ర జలాలు కలుషితమై మత్స్య సంపదకు నష్టం వాటిల్లి తద్వారా మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని వాపోయారు.ప్రభుత్వం,అధికారులు స్పందించి తక్షణమే పైప్ లైన్ ఏర్పాటు పనులను ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోసల దేవుడు,యజ్జల అన్నవరం,బొంది కాశీ విశ్వనాథం, ముత్తి జగదీష్,తుమ్మల జగన్నాథం,చోడి పిల్లి అన్నవరం,వంకా రమణ,వంకా కృష్ణ,వంకా దేవుడు, ముత్తి ఈశ్వరరావు,గోసల భూలోకం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబును సన్మానించిన ఎంపీపీ.



పద్మనాభం,నవంబర్25, మేజర్‌న్యూస్ : మండలంలో మద్దిగ్రామంలో పల్లెగెడ్డ వద్ద ఉన్న శ్రీధర్మ శాస్త్ర సేవాపీఠంలో అయ్యప్ప స్వాములకి సంబందంచి అన్నదాన కార్యక్రమానికి పదిహేను వేల రూపాయలు విరాళంగా ఇచ్చిన విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబును పీఠంలో ఎంపీపీ రాంబాబు, సేవా పీఠం సభ్యులు శాలువ , అయ్యప్పస్వామి ఫోటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ పంపిణీలో డీలర్ చేతివాటం





**వి.మాడుగుల, నవంబర్ 25, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందజేస్తున్న ఇవాళ దీపం పథకంలో చేతివాటం జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై బిజెపి నాయకులు కూడా ఖండిస్తున్నారు. వివరాల్లోకెళితే కట్టెపొయ్యిలు ఉపయోగిస్తున్న పేదవారికి గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందించాలని ఉజ్వల దీపం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ మేరకు మాడుగుల మండలానికి 100 గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి. అయితే లబ్ధిదారుల నుండి దరఖాస్తులతోపాటు 600 రూపాయలు వసూలు చేస్తున్నారు. శ్రీ వెంకట శ్రీ వెంకట సీతారామ ఏజెన్సీ డీలర్ బహిరంగంగా లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేయడం బహిరంగ రహస్యమే. అయితే ఈ పథకం ఉచితంగా వస్తుందన్న విషయం లబ్ధిదారులకు తెలియకపోవడంతో వారు అడిగిన 600 రూపాయలు చెల్లించి గ్యాస్ ను పొందుతున్నారు. రెండు రోజుల నుంచి ఏజెన్సీ వద్ద లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో గ్యాస్ ను తీసుకుంటున్నారు. అయితే ఈ విషయం పై అధికారులు ప్రసారం చేయకపోవడం విచారకరం. ఇదిలా ఉండగా శుక్రవారం గ్యాస్ ఏజెన్సీ వద్ద లబ్ధిదారులు డబ్బులు చెల్లిస్తుండగా అల్లూరి సీతారామరాజు అధ్యక్షులు మండల సత్య జిత్ రాయి ప్రతిఘటించారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న గ్యాస్ కనెక్షన్లకు 600 రూపాయలు వసూలు చేయడం సోషనీయమని ఆయన మండిపడ్డారు. గ్యాస్ ఏజెన్సీ చేస్తున్న ఈ అవినీతి వల్ల కేంద్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు ఆపాదిస్తుందని. పోయారు. ఏజెన్సీ డీలర్ ను డబ్బులు ఎందుకు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నిస్తే ఖర్చులు నిమిత్తం అని సమాధానం చెప్పడం విశేషం. ఎప్పటికైనా అక్రమ డబ్బులు వసూలు ఆపకపోతే జిల్లా స్థాయిలో అధికారులకు పార్టీ నాయకులకు ఫిర్యాదు చేస్తామని ఈ విషయం మాడుగుల సత్యజిత్ రాయి హెచ్చరించారు ఈ విశ్వంపై తహసిల్దార్ ,ఏవి రత్నం ,దృష్టికి తీసుకెళ్లడం జరిగింది

## మండల కేంద్రంలో చోరీ

**వి.మాడుగుల, నవంబర్ 25, మేజర్‌న్యూస్:**మండల కేంద్రంలో కిరాణా,పాన్ షాప్ నిర్వహిస్తున్న బ్రహ్మాజీ షాప్ లో దొంగలు పడ్డారు. బాధితుని వివరాలు ప్రకారం ఆయన భార్యకు ఆరోగ్యం బాగాలేక పోవడంతో ఆసుపత్రికి వెళ్లి రెండు రోజులు ఉండి పోవడంతో ఇంట్లో గుర్తు తెలియని వారు దూరి చోరికి పాల్పడినట్లు తెలిపారు.ఇంట్లో తలుపులు బద్దలు కొట్టి కొట్టుకొని సంగతి తో పాటు కొంత నగదు తీసుకు వెళ్లినట్టు తెలిపారు. ఈ ఘటన పై పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం



పాయకరావుపేట, నవంబర్ 25, మేజర్‌న్యూస్:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనుకూలమైన పరిస్థితులు లేవని,వైకాపా హయాంలో రాష్ట్రంలో ఏ పనులు జరగాలన్న ముడుపులు చెల్లించవలసిందేనని అన్నారు.కాంగ్రెస్ లో ఉన్న ప్రతి కార్యకర్త ఒక ఎమ్మెల్యే తో సమానమని, కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడన్నా ధైర్యంగా తిరగగలరని, మాట్లాడగలరని అన్నారు.ఒకరకంగా తామంతా కాంగ్రెస్ పార్టీలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గొంపా గోవిందరావు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు రామారావు, s.కొండలరావు,నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా 75 వ ఎన్.సి.సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాయకరావుపేట, నవంబర్ 25, మేజర్ న్యూస్.శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్వేసెస్ డిగ్రీ కళాశాల నందు ఎన్.సి.సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ తహసిల్దార్ కె.నూకరాజు ఎన్.సి.సి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి వారితో మాట్లాడుతూ ఎన్.సి.సి విద్యార్థులు క్రమశిక్షణ కు మారు పేరుగా ఉండాలని, దేశానికి సేవ చేయాలనే బాధ్యతను కలిగి ఉండాలని తెలిపారు.విద్యార్థులకు తాము చేసే నిరంతర సాధనే ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే మార్గమని,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొనేందుకు ఎన్.సి.సి ఒక సరియైన మార్గమని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు పిరమిడ్ ఆకృతిలో చేసిన విన్యాసాలు ఆకట్టుకొన్నాయి.ఎన్.సి.సి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల,స్వేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.సి.సి. క్యాడెట్స్,ఎ.ఎన్.ఓ.లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ



దేవరాపల్లి, నవంబర్ 25,మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ అయ్యప్ప భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం గ్రామ పురవీధుల్లో అయ్యప్ప పేటతుల్లు కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొని స్వామివారి పాటలతో నాట్యం చేస్తూ భక్తి పరవశంతో మునిగితేలరు. ఈ సందర్భంగా స్వామి భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. అనంతరం రామాలయం వద్ద రాత్రి అయ్యప్ప స్వామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. రామాలయం ఆలయ అర్చకులు లక్ష్మీపతి శర్మ, సంతోష్ శర్మ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్యాధికారిణిగా అంబికా రమణి

దుంబ్రిగుడ నవంబర్ 25,మేజర్‌న్యూస్ :-మండల కేంద్రమైన దుంబ్రిగుడ లోని 24 గంటల ఆసుపత్రిలో నూతన వైద్యాధికారినిగా జి అంబికా రమణి నియమితులవుతూ శనివారం ఇక్కడి ఆసుపత్రి వైద్యాధికారి పాంగి రాంబాబుకు నియామక ఉత్తర్వులను అందజేసి బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా నియమితులైన అంబిక మాట్లాడుతూ వైద్యాధికారిణిగా నియమితులైన తాను మండల ప్రజల ఆరోగ్య మెరుగులపై శక్తి వంచన లేకుండా పనిచేస్తూ సేవలు అందిస్తానని ఆమె చెప్పారు. అందుకు స్థానిక వైద్య సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎవరికి ఎటువంటి వ్యాధులు వ్యాప్తి చెందిన నిర్లక్ష్యం వహించకుండా ఆయా గ్రామాల గిరిజనులు సమాచారం అందించి తాను అందించే సేవలను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ప్రస్తుత వైద్యాధికారి రాంబాబు తో పాటు సిబ్బంది గిరిజన వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవల్లో భాగస్వామిగా నిలుస్తూ సేవలు అందిస్తానన్నారు. కాగా ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన వైద్యాధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన అంబిక రమణి కు ఎంపీహెచ్వో శౌరి, హెల్త్ సూపర్వైజర్ రామారావు, హెల్త్ అసిస్టెంట్ శెట్టి స్వామి వైద్య సిబ్బంది తదితరులు పుష్ప గుచ్ఛాన్ని అందించి సాధారంగా స్వాగతించారు.

17వ సూర్య

# అనకాపల్లి-అల్లూరి

## అభివృద్ధి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట

### రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



**అనకాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:**అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని పెంటకోట కన్వెన్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమె మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అత్యధిక నిధులు కేటాయించినప్పటికీ ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వల్ల అభివృద్ధి జరగడం లేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తారని 151 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేసారన్నారు. ఆదికారంలోనికి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చివేస్తాతో విద్వాంసక పాలనకు తెరతీశారన్నారు. నాలుగున్నర ఏళ్ల నుంచి అలాంటి పాలనే సాగుతోందన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులతో వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. తప్పు లను ప్రశ్నిస్తే సరిచేసుకోకుండా ఎదురు దాడి కి దిగుతున్నారన్నారు. ఆదికారంలోనికి వచ్చే ముందు షుగర్ ఫ్యాక్టరీ లను ఆధునీకరిస్తామని హామీలు ఇచ్చి తీరా ఆదికారంలోనికి వచ్చిన తర్వాత ఆ ఫ్యాక్టరీలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో నాలుగు వందల మండలాలు కరువు ఉంటే కేవలం వంద మండలాలే కరువు ఉన్నట్లు తెలపడం దుర్మార్గమన్నారు. రైల్వే జోన్ ఏర్పడక పోవటానికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు, బిజెపి నాయకులు గారపాటి సీతారామాంజనేయులు, కాశీ విశ్వనాథరాజు, కర్రి చిట్టిబాబు, ఈర్లె శ్రీరామమూర్తి, పొన్నగంటి అప్పారావు, కొణతాల రాజబాబు, పాకలపాటి రవిరాజా, డాక్టర్ గండి వెంకట సత్యనారాయణ, కొణతాల అప్పలరాజు, చదరం నాగేశ్వరరావు, గొంతిన భక్తి సాయి రామ్, సాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెంటకోట కన్వెన్షన్ మీటింగ్ హాలులో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ప్రసంగిస్తూ భారతీయ జనతాపార్టీ పటిష్టంగా ఉండేందుకు పార్టీ లోని కమిటీ లన్నీ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ కన్వీనర్ లు, యువ మోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా తదితర అనుబంధ కమిటీలు, బూత్ లెవెల్ కమిటీ లు , అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం వెన్నెముక





**అనకాపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్:**స్థానిక దాడి ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ (డైట్ ) లో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్.శ్రీవిద్య, అదనపు సివిల్ అండ్ సెషన్స్ జడ్జి జి.గంగాధర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జూడ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.ప్రదీప తదితరులు పాల్గొన్నారు.తొలుత కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ ఆర్.వైకుంటరావు జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే దాని కంటెంట్‌లో అతిపెద్దదని అన్నారు. చైర్మన్ రత్నాకర్ ప్రసంగించారు భారతదేశ ప్రజాస్వామ్యాన్ని సజావుగా నడిపించే నియమాలు, సూత్రాల సమితిని అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తల్లిదండ్రుల త్యాగాలను అర్థం చేసుకోవడం ద్వారా అర్థవంతమైన జీవితాన్ని గడపడానికి విద్యార్థులకు కొన్ని సూత్రాలను ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గంగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల గురించి విద్యార్థులకు వివిధ సమస్యలు, జాగ్రత్తల గురించి ప్రత్యక్ష ఉదాహరణలను ఉపదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ జడ్జి ఎన్.శ్రీవిద్య, రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఎత్తిచూపారు. దేశానికి వెన్నెముకగా నిలిచిన ప్రజాస్వామ్యం యొక్క సాఫీగా పనిచేయడానికి అనేక మంది ప్రధానులను రూపొందించిన దాని ముసాయిదా రచయితలు. ఇంకా, పరిస్థితులకు అనుగుణంగా సామాజిక మార్పులను అర్థం చేసుకోవడం ద్వారా ఆచరణాత్మకంగా ముందుకు సాగాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ వైకుంఠరావు అతిథులను సన్మానించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగింపు జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం



దేవరాపల్లి, నవంబర్ 25 (మేజర్ న్యూస్) :వైజాగ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కుటుంబీకులు, గ్రామ పెద్దలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దేవరాపల్లి మండలంలోని రైవాడ గ్రామానికి చెందిన సీర ఈశ్వరరావు (43), సీర దేముడమ్మ(34), దంపతులు పొట్టకూటి కోసం మహానగరం వెళ్లిన వీరు స్వగ్రామం చేరుకునేందుకు తమ ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకులు, గ్రామస్తులు ఒక్కసారిగా కన్నీటి పర్యంతమై బోరున విలపించారు. వెంటనే స్వగ్రామం నుంచి ప్రమాద స్థలానికి చేరుకొని దంపతుల మృతదేహాలను కేజీహెచ్ పోస్టుమార్టంకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం స్వగ్రామం తీసుకురావడంతో ఆ దంపతుల మృతదేహాలను చూసి కూడి కోసము వెళ్లి కాటికి పోతున్నారా, అప్పుడే మీకు నిండు నూరేళ్లు నిండిపోయాయి అంటూ కూటంబికలు, గ్రామస్తులు కన్నీటి శోక సంద్రంలో మునిగిపోయారు. ఈ దంపతులకు ఒక కుమార్తె ఉందని తెలిపారు.

## సుగుణకర్ రావు రాజకీయాల్లోకి రావాలి



విజయనగరం బ్యూరో, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ఇంతవరకు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి ఎంతో మందికి సేవలందించిన సుగుణాకర్ రావు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని గజపతినగరం నియోజకవర్గ మైనార్టీ విభాగం నాయకులు కోరారు. శనివారం ఉడా కాలనీ లో ఉన్న సుగుణాకర్ స్వగృహంలో సుగుణాకర్ రావు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారిగా ఉన్న సమయంలో ప్రజలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. వివాద రహితుడు గా..నిరాడంబరుడు నిస్వార్థ పరుడిగా ..సౌమ్యుడిగా అందరితోసఖ్యతగా ఉండే సుగుణాకర్ రావు రాజకీయాల్లోకి వస్తే మరింత మందికి సేవలు అందించే అవకాశం ఉందన్నారు. బొండపల్లి, గజపతినగరం, దత్తి రాజేరు, గంట్యాడ, మండలాలకు చెందిన క్రిస్టియన్ మైనార్టీ సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సమావేశం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నగర సుంద్రీకరణకు విఘాతం కలిగిస్తే చర్యలు

### -నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రామల నాయుడు



విజయనగరం బ్యూరో, నవంబర్ 25, మేజర్‌న్యూస్: నగర సుందరీకరణకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యనైనా సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. నగర అభివృద్ధిలో భాగంగా ఈమధ్య అనేక సుందరీకరణ, అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అయితే కొందరు వ్యక్తులు మరియు కొన్ని సంస్థలు ఇష్టారాజ్యంగా డివైడర్లు, ఇతర ప్రైవేటు, ప్రభుత్వ గోడల పైన పోస్టర్లు, కరపత్రాలు, గోడ పత్రికలు మరియు ఇతర నినాదాలతో కూడిన రాతలను రాస్తూ నగర సుందరీకరణకు విఘాతం కలిగిస్తున్నట్లు గమనించామన్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1వ తేదీ నాటికి సదరు గోడపత్రికలను, కరపత్రాలను, గోడ రాతలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సంబంధిత సంస్థలకు ఇందుమూలంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 1 నుండి పట్టణ ప్రణాళిక విభాగం మరియు ప్రజారోగ్య విభాగం బృందం ప్రత్యేక కార్యాచరణతో నగరమంతా పర్యటించి డివైడర్లు పైన, ఇతర ప్రైవేటు ప్రభుత్వ గోడలపై గాని పోస్టర్లు కరపత్రాలు గోడపత్రికలు వంటివి ఉన్నట్లయితే అటువంటి చర్యలకు ఉపేక్షించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పదివేల రూపాయలు అపరాద రుసుమును కూడా విధిస్తామని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనదని వివరించారు.

# సచివాలయం: రైతు భరోసా కేంద్రం ప్రారంభం

అరకులోయ, నవంబర్ 25, మేజర్‌న్యూస్: నియోజకవర్గం పరిధిలోని కొండిభలో గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని అరకులోయ శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ శనివారం ప్రారంభించారు. 40 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనం, 20 లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రాన్ని గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి శాసనసభ్యుడు లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా అనంతగిరి మండల కేంద్రంలో 217 మంది గిరిజన రైతులకు ఎమ్మెల్యే భూ పట్టాలు పంపిణీ చేశారు. 427 ఎకరాలకు సంబంధించి గిరిజన రైతులకు వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కుల పత్రాలను అందజేశారు. గడపగడపకు మన ప్రభుత్వం, పల్లె నిద్ర, జగనన్న ఆరోగ్య సురక్ష, వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కుల పత్రాలు, భూ రక్ష పథకం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ నూతన భవనాల ప్రారంభోత్సవం, భూహక్కు పత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అరకులోయ శాసన సభ్యుడు చెట్టి. పాల్గుణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వచ్చిందన్నారు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో ప్రజలకు సౌలభ్యం కలిగినట్టు ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేశారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, క్రిమిసంహారక మందులు పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించేందుకు, అన్నదాతలకు అవసరమైన మెళకువలు నేర్పించడానికి, పంట దిగుబడిని పెంపొందించడానికి, రైతులకు వ్యవసాయంపై పూర్తిస్థాయిలోఅవగాహన కల్పించడానికి రైతు భరోసా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నట్టు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి



వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ, సమస్యలను గుర్తిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రజా సమస్యలను ఇప్పటికి దాదాపు పరిష్కరించామని ఆయన చెప్పారు. సమస్యల పరిష్కారానికి గాను వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్టు శాసన సభ్యుడు చెట్టి. పాల్గుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారులు, జెడ్పిటిసి దీసరి. గంగరాజు, ఎంపీపీ శెట్టి. నీలవేణి, వైస్ ఎంపీపీబి. శకుంతల, సర్పంచ్ పంచాడి. గున్నమ్మ, వైసిపి సీనియర్ నాయకులు రేగబోయిన స్వామి, నవీన్ కుమార్, సూర్యనారాయణ, మధుసూదన్, కురడబోయిన. గంగరాజు, కృష్ణమూర్తి, సింహాద్రి, అశోక్, దొన్ను ,షేక్ మధుసూదన్, సెంబి నన్నారావు, సతీష్ కుమార్, హర్షిత్, శ్రీరాము శెట్టి. లక్ష్మణరావు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సిల్వర్ మెడల్ గెలుచుకున్న కస్తూరిబా విద్యార్థులు

అచ్చుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా కోడూరు ప్రభుత్వ కళాశాలలో జరిగిన అంతర్ జిల్లా టైక్వాండ పోటీల్లో స్థానిక కస్తూరిబా పాఠశాల విద్యార్థులు అండర్ 17 విభాగంలో ఇ. మీనా బి. రాజేశ్వరి పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో జి వైష్ణవి సిల్వర్ మెడలను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉమాదేవి మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు దేవారపు బేబీ రాణి మిగతా పాఠశాల సిబ్బంది అభినందించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తోట వెంకటేష్



అచ్చుతాపురం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: యలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తోట వెంకటేష్ను నియమించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నాయకులు అభినందనలు తెలిపారు. ఏమ్మేల్యే యు వి రమణమూర్తి రాజు అదేశాలతో ఈ పదవి వచ్చిందని తోట వెంకటేష్ తెలిపారు.

## సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలి

### - 29న కురుపాంలో సామాజిక బస్సుయాత్ర
### - ఎంపీపీ రామారావు వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 25, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో అందించిన అభివృద్ధి, సంక్షే మాన్ని ప్రజలకు వివరించడానికి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమమును విజయ వంతం చేయాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. ఈనెల 29న కురుపాంలో మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణి మరియు,పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుల ఆధ్వర్యంలో సంక్షేమ పాలన తెలిపేలా సామాజిక బస్సు యాత్ర కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో శనివారం మరుపెంట గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ పాలన తెలిపేలా నిర్వ హిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమమును విజయవంతం చేసేందుకు మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ సచివాలయ కన్వీనర్లు,గృహసా రదులు, విధిగా హాజరు కావా లని కోరారు. అదే విధముగా ప్రతి గ్రామము నుండి కనీసం వందమంది కార్యకర్తలను సామాజిక బస్సు యాత్ర కార్యక్రమానికి తీసుకురావాలని ఎంపీపీ రామారావు పేర్కొ న్నారు.

## రైతులకు సహకరించే విధంగా సహాయకులు ఉండాలి

### - ఏ డి ఏ మధు బాబు



మెలియాపుట్టి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క రైతు భరోసా కేంద్రాన్ని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రంగా మార్చిందని ఏ డి ఏ మధుబాబు తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు గ్రామ రెవెన్యూ అధికారులకు టెక్నికల్ అసిస్టెంట్లకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ధాన్యం కొనుగోలు మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలు కి సంబంధించి వాహన రిజిస్ట్రేషన్, గొనెలు నమోదు, కూలీలకు చెల్లింపులు, ఎఫ్టిఓ లను నమోదు చేయడం వంటి అంశాలు పై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం నియమ నిబంధన మేరకు ధాన్యంలో తేమ శాతం, కర్బన సేంద్రియ పదార్థాలు సరిగా చూసుకొని నాణ్యతతో కూడిన ధాన్యాన్ని మిల్లులకు పంపించవలసిందిగా గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. ధాన్యము కొనుగోలు కేంద్రం పూర్తి బాధ్యత గ్రామ వ్యవసాయ సహాయకుల దేనిని స్పష్టం చేశారు. తహసిల్దార్ సరోజినీ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ రెవెన్యూ అధికారులను కస్టోడిల్ అధికారులుగా నియమించిందని మిల్లు వద్ద మిల్లు యజమానుల నుంచి రైతుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత గ్రామ రెవెన్యూ అధికారులు దేనిని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో పనిచేసే అందరూ పరస్పరం సహకరించుకుంటూ ధాన్యం కొనుగోలు లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ సంవత్సరం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరోజినీ డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై భీమారావు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వైకుంఠరావు గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రాపర్టీ ఎక్స్ పో షో




విజయనగరం టౌన్, నవంబర్ 25, మేజర్‌న్యూస్: భావన నిర్మాణ ప్రక్రియలన్నింటిని ఒకే గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నంలో క్రిడయ్ సంస్థ మరో అడుగు ముందుకు వేసింది. ప్రాపర్టీ ఎక్స్ పో పేరిట 3 రోజులు పాటు భారీ ప్రదర్శనను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు శనివారం ఎస్వీఎన్ లేక్ పాలస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలు క్రిడయ్ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ వెల్లడించారు. ప్రతి సంవత్సరం ప్రాపర్టీ ఎక్స్ పో పేరిట ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నమని, అయితే కరోనా నేపథ్యంలో 2 ఏళ్ళ పాటు వాయిదా వేయడం జరిగిందన్నారు. మరలా ఈ సంవత్సరం స్థానిక లీ పేరడైజ్ లో ఈనెల 26 నుండి మూడు రోజుల పాటు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వీటిలో సుమారు 250 వరకు స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. 75 మంది భవన నిర్మాణ సంస్థలకు చెందిన ప్రతినిధులు, బ్యాంకర్లు పాల్గొంటున్నారని చెప్పారు. కొత్తగా ఇల్లు నిర్మించుకొనే వారు తాము ఏర్పాటు చేస్తున్న ప్రదర్శనకు వచ్చినట్లయితే భావన నిర్మాణాలపై సంపూర్ణ అవగాహన కలుగుతుందన్నారు. నూతన విధానాలలో భవన నిర్మాణాలు, సామగ్రి కొనుగోలుకు అవకాశం ఉంటుందన్నారు. నగర ప్రజలందరూ ప్రాపర్టీ ఎక్స్ పో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్రిడయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం

### - కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం
### - రోజుకు ఆరు గ్రామాలకు ప్రచార రథాలు

విజయనగరం బ్యూరో, నవంబరు 25, మేజర్‌న్యూస్: వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించడం, అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర శనివారం జిల్లాలో ప్రారంభమయ్యింది. దీనికోసం జిల్లాకు ఆరు అత్యాధునిక ప్రచార రథాలు రాగా, ఇవి తొలిరోజు రాజాం మండలం అంటకాపల్లి, విఆర్ అగ్రహారం, ఎస్.కోట మండలం సీతారామపురం, రేవళ్లపాలెం, విజయనగరం మండలం బియ్యాలపేట, ముడిదాం, నెల్లిమర్ల మండలం పారసాం, పెద బూరాడపేట, గంట్యాడ మండలం రామవరం, సిరిపురం, దత్తిరాజేరు మండలం భూపాలరాజపురం, టి.బూర్జవలసలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ఇడి స్క్రీన్‌ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. విద్యార్థులు, స్థానిక కళాకారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు ఆలపించిన స్వచ్ఛత గీతాలను ప్రసారం చేశారు. ఆదర్శ రైతును పరిచయం చేశారు. ప్రధానమంత్రి సందేశాన్ని వినిపించడమే కాకుండా, ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. గంట్యాడ మండలంలో నిర్వహించిన యాత్రలో జిల్లా నోడల్ ఆఫీసర్, జెడ్పి సిఇఓ కె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, అర్హత ఉన్నవారందరికీ వీటిని అందించడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాకు ఆరు రథాలు వచ్చాయని, ఒక్కో రథం రోజుకు రెండు గ్రామాల్లో పర్యటిస్తుందని, మొత్తం ఆరు రూట్లను రూపొందించామని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నోడల్ అదికారిగా, జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని చెప్పారు. జిల్లాస్థాయిలో 37 మంది



అధికారులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ ఛైర్మన్‌గా, గ్రామ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎం ఆవాజ్ యోజన, పిఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, ఆయుష్మాన్ భారత్, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్, స్వమిత్వ, జన్ ధన్ యోజన, జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం ప్రణామ్, నానో ఫెర్టిలైజర్ తదితర 17 రకాల పథకాల గురించి ఎల్‌సిడి స్క్రీన్ ద్వారా వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పథకాల విజయగాథలను ప్రదర్శించడమే కాకుండా, ప్రధాని సందేశాన్ని కూడా వినిపిస్తామని తెలిపారు. అదేవిధంగా యాత్ర సందర్భంగా వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసినట్లు సిఇఓ రాజ్‌కుమార్ వివరించారు. కార్యక్రమాల్లో ఆయా మండలాల ఎంపిడిఓలు, ఇతర అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గిరి యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ



దుంబ్రిగుడ, నవంబర్ 25, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రా పంచాయతీ కేంద్రంలోని గిరి యువతకు క్రీడల్లో ప్రోత్సహించాలనే సంకల్పంతో ఎస్పై సంతోష్కుమార్ ఆదేశాల మేరకు మహిళ పోలీసు కామేశ్వ రిచే సర్పంచ్ అర్జున్ స్థానిక యువతకు వాలీబాల్ కిట్లను శనివారం ఆందజేశారు. యువత క్రీ డల్లో రాణించాలని, క్రీడలు మానసిన ఉల్లాసానికి దోహదపడుతుందని చెప్పారు. ఉన్నత చదువు లతోపాటు క్రీడల్లో రాణించి దేశానికి వెన్నుదన్నుగా నిలవాలని ఆయన కోరారు. ఉప సర్పంచ్ గులాబి, వైకాపా మండల నాయకులు బాలరాజు, గిరి యువత తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే తెదేపా లక్ష్యం

### - మాజీ మంత్రి శ్రావణ్ కుమార్



దుంబ్రిగుడ, నవంబర్ 25, మేజర్‌న్యూస్: వివిధ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి ఉంటుందని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం కించుమండ పంచాయతీ టి డి పి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు ఆధ్వర్యాన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ గ్రామ గిరిజన మహిళలు పూలదండలు వేసి ఘన స్వాగతాన్ని పలికారు. అనంతరం ఇంటింటికెళ్లి మినీ మేనిఫెస్టోతో కరపత్రాలు పంచుతూ ప్రచారం జరిగింది. తెదేపా హయంలో గ్రామాల్లో సురక్షిత తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి రోడ్లు కల్పించామన్నారు. విభజిత రాష్ట్రానికి అప్పులు లేకుండా సుపరిపాలన అందించన ఘనత చంద్రబాబుకే దక్కుతోందన్నారు. నాలుగున్నర ఏళ్ల వైకాపా పాలనలో ఆరాచకలే నిదర్శనంగా పేర్కొవచ్చున్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచి వారి స్వప్రయోజనాలకు ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, స్వామి పాల్గొన్నారు.

## లింగ వివక్షతను నిర్మూలిద్దాం

### - తాసిల్దార్ పి.సరోజినీ
### - మహిళలపై హింసను అరికడదాం



మెలియాపుట్టి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: స్త్రీ పురుషులిద్దరూ సమానమేనని, లింగ వివక్షతను నిర్మూలించాలని తాసిల్దార్ పి సరోజినీ పిలుపునిచ్చారు. లింగ ఆధారిత హింసను ఆమె ఖండించారు. స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని, రక్తహీనతను నివారించాలని, బాలికా విద్యను ప్రోత్సహించాలని, బాల్యవివాహాలను నిర్మూలించాలన్న లక్ష్యాలతో బాటు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 22 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాతీయ కార్యక్రమాన్ని రూపొందించింది. దీనిలో భాగంగా స్థానిక మహిళా మండలి సమైక్య కేంద్రం నుంచి మూడు రోడ్ల కోడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కొడుకైనా, కూతురైని ఒక్కటేనని, ఇద్దరి మధ్య తారతమ్యం చూపబోమని, సమాన విద్య, ఎదుగుదలకు కృషి చేస్తామని, ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పిస్తామని, ఇద్దరికీ ఆస్తి హక్కు కల్పిస్తామని, బాల్య వివాహాలను అరికడతామని, గృహహింసను వ్యతిరేకిస్తామని, బాలికలను మహిళలను గౌరవిస్తామని, బలహీనులు నిరుపేదలకు అండగా నిలుస్తామని, శ్రీ సాధికారతను గౌరవిస్తామని తదితర నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పి చంద్రకుమారి మాట్లాడుతూ ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా వారానికో అంశంపై విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తామని చెప్పారు. తమ శాఖతోపాటు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఇతర శాఖల సమన్వయంతో ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీఎం లలిత మాట్లాడుతూ జండర్ అధారిత హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, బాల్యవివాహాలను నిర్మూలించాలని, స్త్రీ విద్యను ప్రోత్సహించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి. సరోజిని, ఎంపీడీవో పి చంద్రకుమారి, ఏపీఎం లలిత, ఎంపీటీసీ ప్రతినిధి పాలాకి జైముని రావు, మహిళా పోలీస్ భారతి, మరియు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## వెనుకబడ్డ ఆంధ్రాను బాబు ఒక్కరే ఆదుకోగలరు



రావికమతం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు సర్వ నాశనం చేసిన ఆంధ్రప్రదేశ్ ను చంద్రబాబు నాయుడు ఒక్కరే తిరిగి అభివృద్ధిలోకి తీసుకు రాగలరని తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ తెలిపారు . బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధి కసిరెడ్డి పాలెం, బూరుగుపాలెం తదితర గ్రామాల్లో శనివారం ఆయన గ్రామస్తుల తో సమావేశాలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం చే అన్యాయంగా విభజించ బడి లోటు బడ్జెట్ తో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను తనకున్న అపార అనుభవంతో సంక్షేమం అభివృద్ధి సమపళ్లలో పరుగులు పెట్టిస్తూ ఐదు సంవత్సరాలు సుస్థిర పాలన అందించారని గుర్తు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేశారని ఆగ్రహం చేశారు ఆంధ్రాలో మళ్లీ సుస్థిర పాలనకు చంద్రబాబు అనుభవం అవసరమని తెలిపారు అనంతరం చంద్రబాబు నాయుడు పేర్కొన్న మినీ మేనిఫెస్టో లో అంశాలను వివరించారు.

## మృతిని ఆచూకీ తెలిసినవారు సంప్రదించండి



విజయనగరం క్రైమ్, నవంబర్ 25, మేజర్‌న్యూస్: జిల్లాలో అలమండ కంటకాపల్లి రైల్వే స్టేషన్ల మధ్య భీమాలి గ్రామ సమీపంలో సుమారు 65 నుంచి 70 సంవత్సరాలు వయసు గల పురుషుడి మృతదేహం శనివారం లభ్యమైనట్లు విజయనగరం రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు వీరంపై తెలుపు,నీలం,నిలువు గీతలతో కలిగినటువంటి ఫుల్ హాండ్స్ షర్టు,దానిపైన నలుపు రంగు ఫుల్ హాండ్స్ షర్టు, దానిపైన లేత నీలం రంగు గల స్వెటర్ ధరించి ఉన్నట్టు చెప్పారు. అదేవిధంగా తెలుపు రంగు గీతలు కలిగిన చెక్స్ డిజైన్తో కూడిన కాఫీ రంగు జాకీ కంపెనీ నిక్కర్, దాని లోపల నీలం, ఎరుపు రంగులతో కూడిన మరొక నిక్కరును ఉన్నట్లు పేర్కొన్నారు. మృతిని ఆచూకీ తెలిసినవారు 9666555214, 9490617089 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని రైల్వే పోలీసులు సూచించారు.

## అంగరంగ వైభవంగా నూకాంబిక ఆలయ వార్షికోత్సవం



యస్.రాయవరం, నవంబర్ 25, మేజర్‌న్యూస్: ధర్మవరం అగ్రహారం గ్రామం లో నూకాంభిక అమ్మవారి ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ మూడవ వార్షికోత్సవ సందర్భంగా గ్రామంలోని భక్తులు బోనాలు సమ ర్పించారు. అమ్మవారి భక్తులందరూ బోనాలతో గ్రామంలోని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి దర్శనము చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిగట్ల రత్నం, గ్రామ పెద్దలు కలిగట్ల మాణిక్యం, వెదుర్ల బంగారి, సియ్యాదుల అచ్యుత్ కుమార్, సుంకర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభిప్రాయం మేరకు వాటర్ ట్యాంక్ నిర్మించాలి



బొండపల్లి, నవంబర్ 25, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మర్రాపు సురేష్ గారికి,బొండపల్లి మండలం,బొండపల్లి గ్రామం ఎస్సీ కాలనీ ప్రజలు వాటర్ ట్యాంక్ సమస్య జనసేన పార్టీ దృష్టికి తీసుకుని వచ్చారు,స్థానిక అధికార పార్టీకి చెందిన నాయకులు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు గృహ సముదాయం ఉన్నచోట నిర్మించడానికి స్థానిక అధికార పార్టీ నాయకులు నిర్ణయం తీసుకున్నారు, దీన్ని వేరే ప్రాంతంలో నిర్మించాలని దీనిపై జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ సురేష్ ఎస్సీ కాలనీ ప్రజలు వాటర్ ట్యాంక్ సమస్య తెలియజేశారు, ఈరోజు ప్రాంతాన్ని సందర్శించారు. నేరుగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు, ఆయన మాట్లాడుతూ ప్రజలుకి అనుకూలంగా అనువైన ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మించాలని,స్థానిక అధికార పార్టీ నాయకులకు, బొండపల్లి ఎమ్మార్వో , గ్రామ సెక్రెటరీ,ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి టిడిపి మండల బండారు బాలాజీ, జనసేన నాయకులు ఆధాడ మోహన్ రావు,బొండపల్లి జనసేన రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# సాహిత్య పెంపుదలకు విశాలాంధ్ర కృషి అమోఘం

## విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు



విశాఖపట్నం, నవంబర్ 25 మేజర్‌న్యూస్: 50వ దశకం నుంచి విశాలాంధ్ర సంస్థ సాహిత్యం ద్వారా సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు విశేష కృషి చేస్తోందని దీ విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవాన్ని స్థానిక టర్నర్ సత్రంలో శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాహిత్య సభలో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడిని తీసుకురావడంలో విశాలాంధ్ర ఎంతో కృషి చేసిందని పేర్కొన్నారు. ఠాగూర్, ప్రేమ్ చంద్ తదితర ప్రముఖుల సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు విశాలాంధ్ర ప్రచురణలు పరిచయం చేశాని అన్నారు. ప్రస్తుత సమాజంలో తగ్గుతున్న పుస్తక పఠనం పట్ల పాఠకుల్లో పఠనాశక్తిని పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహద పడుతాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విశాఖ బుక్ ఫెస్టివల్ పేరుతో నగరంలో ప్రదర్శన నిర్వహించాలని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల అది సాధ్యం కాలేదని పేర్కొంటూ దాన్ని భర్తీ చేయడంలో విశాలాంధ్ర ప్రదర్శన ముందువరుసలో నిల్చుందని అన్నారు. విశాలాంధ్ర సంస్థ ప్రతి ఏటా ఈ మహోత్సవం నిర్వహిస్తూ పాఠకులు, సాహిత్య ప్రియులు, రచయితల మన్ననలను చురగొందని అన్నారు. నేటి సమాజంలో పుస్తకానికి ప్రాముఖ్యత పెరిగిందని ఇంటర్నెట్ యుగంలో కూడా ఇలాంటి ప్రదర్శనలు నిరూపితం చేశాయని అన్నారు. భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయం విశాఖ నగరామని పేర్కొన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ టి మనోహర్ నాయుడు మాట్లాడుతూ విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవం ఉదయం 10.30 నుంచి రాత్రీ 8.30 గంటల వరకు ఉంటుందని, సాహిత్య అభిమానులు, రచయితలు, విద్యార్థులు అందురు మహోత్సవాన్ని సందర్శించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రచయిత ఆచార్య సూర్యారావు మాట్లాడుతూ మనిషికి జ్ఞానాన్ని ప్రసాదించే వారధిగా విశాలాంధ్ర ఉందని, అన్నీ రకాల భావాలు కలగలిపిన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచడం నిర్వహుకులను ఆయన అభినందించారు. సమాజంలో రచయితల సంఖ్య నానాటికీ పెరుగుతున్న పాఠకుల సంఖ్య క్రమేనా తగుతుండడం విచారకరమని దీన్ని అధిగమించడానికి విద్యార్థుల లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపొందించేందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆచార్య సిమ్మన్న మాట్లాడుతూ విశాలాంధ్రతో తనకు చాలా అనుబంధం ఉందని, ప్రపంచ సమాజాన్ని సాహిత్య రూపంలో అందరికీ చేరువ చేసిన ఘనత విశాలాంధ్రకు దక్కుతుందన్నారు. హిమాన్సు బుక్ డిపో ప్రసాద్ మాట్లాడుతూ సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేయడంలో విశాలాంధ్ర చేస్తున్న కృషిని అభినందించారు. నగరంలో ఇలాంటి ప్రదర్శనలు మరెన్నో రావాలని ఆకాక్షించారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ విశాలాంధ్ర పుస్తక మహోత్సవ ప్రాంగణంలో ప్రతి రోజు పలురకాల సాహిత్య కార్యక్రమాల నిర్వహణకు సన్నదం అవుతున్నామని వివరించారు. కార్యక్రమంలో బుక్ హౌస్ మేనేజర్ పి ఎ రాజు, సిబ్బంది మూర్తి, అనీల్ ,రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను పరిశుభ్రపరచి సంరక్షించండి

### -జివిఎంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ



ఆరిలోవ, నవంబర్ 25, మేజర్ న్యూస్ : నగరంలో గల హైవే రోడ్లకు ఇరువైపులా, బి ఆర్ టి ఎస్ రోడ్ల నందు గల గ్రీన్ బెల్ట్ ప్రదేశాలలో ఆక్రమణలను తొలగించి, పరిశుభ్రపరచి సంరక్షణ కల్పించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మద్దిలపాలెం నుండి ఎన్ఎడి కొత్త రోడ్ జంక్షన్, హనుమంతవాక జంక్షన్ నుండి అడవివరం ప్రాంతాలలో గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో గల హైవేలోని, బి ఆర్ టి ఎస్ రోడ్ల నందు గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను నిత్యం పరిశు భ్రపరచాలని, తోపుడు బండ్లు, బడ్డీలు ఆక్రమణకు గురి కాకుండా సంరక్షణ కల్పించాలని అధికారులను ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారిని, ప్రధాన ప్రజారోగ్య వైద్యదికారిని కమీషనర్ ఆదేశించారు. హనుమంతవాక నుండి అడవివరం జంక్షన్ వరకు ఉన్న గ్రీన్ బెల్ట్ ను అందమైన పూల మొక్కలు, పెద్ద చెట్లను వేయాలని డిడిహెచ్ దామోదరావు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్. నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, వేణుగోపాల్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రి, రఘునాథరావు, జోనల్ కమిషనర్ ఆర్ వి జి కృష్ణ, కార్య నిర్వహణ ఇంజనీర్ సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక భవన నిర్మాణానికి నగర మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం నవంబర్ 25, మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక వసతుల కల్పనే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 4వ జోన్ 37 పెయిన్ దొర పేట హనుమాన్ గుడి నేవల్ క్యాంటీన్ వద్ద సుమారు రూ.49.98 లక్షల వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, వార్డ్ కార్పొరేటర్ చెన్న జానకిరామ్ తో కలసి ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖ ముందంజలో వుందని, ఇక్కడ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో వైయస్సార్ ప్రభుత్వం అధిక శాతం నిధులు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. 37వ వార్డు పెయిన్ దోర పేటలో సుమారు 50 లక్షల రూపాయలతో సామాజిక భవనం నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేయడమైనదని తెలిపారు. ఇక్కడ ప్రజలకు అవసరమయ్యే తాగునీరు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్యం, రోడ్లు, కాలువల నిర్మాణం మొదలైన పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ దక్షణం నియోజకవర్గం పరిధిలో ప్రతి వార్డులో ప్రజలకు అవసరమయ్యే కనీస అవసరాలు తీర్చేందుకు జగనన్న ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పరచడంలో వైఎస్సార్ ప్రభుత్వం ఎప్పుడు ముందే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు



ఆరిలోవ, నవంబర్ 25, మేజర్‌న్యూస్ : జీవీఎంసీ 12వ వార్డు, దుర్గా నగర్ 2 వ సచివాలయం ప్రాంతం లో ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని స్థానిక వార్డు కార్పొరేటర్ అక్క రమాని రోహిణి రామ న్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త ఏం వి వి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఎం వి వి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, నియోజవర్గ శాసనస భ్యులుగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీల కులు మొల్లి అప్పారావు వైఎస్సార్సీపీ నాయకులు సత్తి మందా రెడ్డి, పి. బాల రాజు, సుజాత, జ్యోతి ప్రకాష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్

విశాఖపట్నం నవంబర్ 25, మేజర్‌న్యూస్ : ప్రజలకు మెరుగైన పరిపాలన తో పాటు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను స్థాపించిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె 4వ జోన్ 28 వ వార్డు పరిధిలోని బంగారమ్మ మెట్ట కమ్యూనిటీ హాల్ నందు అదనంగా సచివాలయ నిర్మాణానికి పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ కార్పొరేటర్ పల్లా అప్పలకొండ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలన అందించాలని ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను స్థాపించారని తెలిపారు. ప్రతి 1000 నుండి 15 వందల ఇళ్లకు ఒక సచివాలయాన్ని స్థాపించారని, వారికి ప్రభుత్వం భవనాలను సమకూర్చడం జరుగుతుందని, అందులో భాగంగా 28 వ వార్డు బంగారమ్మ మెట్ట లో సుమారు రూ.17.50 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. కార్యదర్శులు సోదర భావంతో తమ వద్దకు వచ్చే వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ఇటు సచివాలయ వ్యవస్థకి, అటు ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని తెలిపారు జగనన్న ఆశయాసాధనకు ప్రతీ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్ వైయస్సార్సిపి పార్టీ వార్డ్ ఇన్చార్జ్ పల్లా దుర్గారావు, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు సంతోషి ఇతర ఇంజనీరింగ్ అధికారులు వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపక్షాలు ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టండి



విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్‌న్యూస్:రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు కో- కన్వీనర్లకు వై వి సుబ్బారెడ్డి దిశా దశ నిర్దేశం 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలని,ప్రతిపక్ష పార్టీలు, ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం సమావేశం లో జిల్లా కన్వీనర్ కో కన్వీనర్లు నియోజకవర్గ కన్వీనర్లు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈరోజు ఎండాడ లా కాలేజీ రోడ్ లో గల వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో వైసిపి జిల్లా సోషల్ మీడియా విభాగం సమావేశం జరిగింది. జిల్లా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం లో కో కన్వీనర్ లు, నియోజకవర్గ కన్వీనర్ లు, జిల్లా అధ్యక్షులు కోల గురువులు, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు జి రవి రెడ్డి పాల్గొన్నారు.

## గాయపడిన మాజీ సైనికుడిని పరామర్శించిన పవన్ కళ్యాణ్ '



విశాఖపట్నం,నవంబర్ 22, మేజర్‌న్యూస్:బీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం రేవిడి పంచాయతీలో ప్రభుత్వ భూమి కబ్జా పై ప్రశ్నించినందుకు అధికార వైఎస్ఆర్సీపీ నేతల చే కత్తులతో హత్యాయత్నంలో గాయపడి, కోలుకున్న మాజీ సైనికుడు మోపాడు ఆదినారాయణను జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల గారు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వద్దకు తీసుకువెళ్లారు. పవన్ కళ్యాణ్ గారు మాజీ సైనికుడు ఆది నారాయణను దాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ ఎల్లపుడూ మాజీ సైనికులకు రక్షణగా, వారి హక్కులకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్ర రావు, కృష్ణయ్య, శ్రీను బాబు, రవి పాల్గొన్నారు.

## పర్యాటక పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాఖపట్నం , నవంబర్,25 : జాతీయ పర్యాటక పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుపర్యాటక అధికారి, దాసు గరికిన తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.భారత పర్యాటక మంత్రిత్వ శాఖ గ్రామీణ పర్యాటకం,గ్రామీణ ప్రాంతాలలో బన విభాగం నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారుసంబంధిత రంగాల్లో అనుభవం, ఆసక్తిగల సంస్థలు వెబ్ సైట్ లో వివరాలకు సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు. ఉత్తమ గ్రామీణ హెూమ్ పోటీ 2023 గా పోటీలను నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పెంపొందించడానికి, పర్యాటక లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళుటపై దృష్టి పెట్టిందని అన్నారు. ఈ పోటీ దశ భారతదేశ గ్రామాల మధ్య పోటీతత్వం, గర్వాన్ని మరింతగా పెంచ డానికి ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారుగ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి, పర్యాటకం ద్వారా సాంస్కృతిక, సహజ వారసత్వాన్ని కాపాడటానికి నిబద్ధతతో గ్రామాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. గ్రామా ల గుర్తింపు ఇతర గ్రామాల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఏప రంగాల్లో- ఉత్తమ పర్యాటక గ్రామాలు - వారసత్వం, ఉత్తమ పర్యాటక గ్రామాలు వ్యవసాయ పర్యాటకం,ఉత్తమ పర్యాటక గ్రామాలు - బాధ్యతాయుతమైన పర్యా టకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు - చైతన్యవంతమైన వైబ్రెంట్) గ్రామాలు ఉత్త మ పర్యాటక గ్రామాలు - అడ్వెంచర్ టూరిజం,ఉత్తమ పర్యాటక గ్రామాలు - క్రాఫ్ట్, ఉత్తమ పర్యాటక గ్రామాలు - కమ్యూనిటీ ఆధారిత పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు వెల్నెస్‌పోటీ ప్రధాన లక్ష్యాలు గ్రామీణ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, గ్రామీణ జనాభసాధికారతలో పురోగతి, ఆకర్షణ సామర్థ్యాన్ని పెంపొందించడం, గ్రామీణ మార్పును ప్రోత్సహించడం, బహుళ-స్థాయి పాలన, సహకారాలు, కమ్యూనిటీ భాగస్వామ్యం బలోపేతం చేయడం, అనుసంధానం, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వనరులు అందుబాటు, పెట్టుబడిని పెంచడం, అభివృద్ధి, డిజిటలైజేషన్, కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయడం, విలువ ఆధారిత పెంపు, స్థిరమైన ఆహార వ్యవస్థలు పర్యాటకం మధ్య సంబంధాన్ని ప్రోత్సహించడం. సహజ మరియు సాంస్కృతిక వనరుల పరిరక్షణను పెంచడం. వనరులను బాగా ఉపయోగించుకోవడానికి, ఉద్గారాలను, వ్యర్థాలను తగ్గించడానికి స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం, జ్ఞానం, సామర్థ్యాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలు అన్నారుమూల్యాంకన అంశాలపోటీలలో మూల్యాంకనం ప్రధానంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఆధారంగా సాంస్కృతిక, సహజ వనరులు, ఆర్థిక స్థిరత్వం, పర్యావరణ సుస్థిరత, పర్యాటకం ప్రాధాన్యత, ఆరోగ్యం, భద్రత, సాంస్కృతిక వనరుల ప్రచారం - పరిరక్షణ, సామాజిక స్థిరత్వం, టూరిజం అభివృద్ధి ఆధారంగా ఇతర రంగాల అనుసంధానం, మౌలిక సదుపాయాలు - అనుసంధానం తదితర అంశాలు ఉంటాయని చెప్పారుఅర్హతా ప్రమాణాలు తక్కువ జనాభా సాంద్రత మరియు 25,000 నివాసులకు మించకూడదు. ప్రసిద్ధ ప్రదేశాలు, పర్యాటక ప్రదేశాలు లేదా ప్రకృతి దృశ్యాలకు నిలయంగా ఉండాలి. వ్యవసాయం, క్రాఫ్ట్, వంటకాలు మొదలైన వాటితో సహాసాంప్రదాయ కార్యకలాపా లను కలిగి ఉండాలిఆన్లైన్లో పూరించి సమర్పించిన దరఖాస్తులు మాత్రమే మూల్యాంకనం కోసం పరిగణించబడతాయని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులు ఆంగ్ల భాషలో మాత్రమే ఆమోదించడం జరుగుతుందని అన్నారు.

## 59 లక్షల రూపాయలతో అనకాపల్లి శాంతి పార్క్ అధునీకరణ



అనకాపల్లి , మేజర్ న్యూస్:అనకాపల్లి శారదానది ఒడ్డున ఉన్న శాంతి పార్కును 59 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసి, సుందరీకరణ చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత పేర్కొన్నారు. పార్క్ ఆవరణలో శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు తో కలిసి బోరు శంకుస్థాపన భూమి పూజను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) నుంచి పార్కు అభివృద్ధికి 49 లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. అలాగే ఎంపీ లాండ్స్ నిధుల నుంచి 10 లక్షల రూపాయలు మంజూరయ్యాన్నారు. నిధులు విడుదల చేయడానికి కృషి చేసిన శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ కి, పార్లమెంటు నిధులు మంజూరు చేసిన పార్లమెంటు సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి కి, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కి, పార్క్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు విడుదలకు సహకరించిన కమిషనర్ శ్రీకాంత్ వర్మ లకు కార్పొరేటర్ సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. అనకాపల్లి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి వీలుగా పార్కుని ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేసి, అన్ని వసతులతో సుందరీకరణ చేస్తున్నామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి పబ్లిక్ హెల్త్ విభాగం ఎస్.ఈ. పీ.గణపతి రావు, ఈ.ఈ. టి రాయల్ బాబు, డి.ఈ. బి. మహేష్, ఏ.ఈ.మణికంఠ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జాజులు రమేష్, పార్టీ నాయకులు కోన ఉమా, పేలూరు కళ్యాణ్, డొంక సత్తిబాబు, మేడిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.లి

## బిసిలకు అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ఐక్య పోరాటం




అనకాపల్లి, మేజర్ న్యూస్: అనకాపల్లి లో ప్రైవేటు ఫంక్షన్ హాలులో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో కుల సంఘాలు, ప్రజా సంఘాలు అఖిలపక్షాలతో శనివారం పెద్ద ఎత్తున బిసి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు బిసి సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. గత నాలుగున్నర ఏళ్ల లో రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించిన బిసి సబ్ ప్లాన్ నిధులు తిరిగి ఇవ్వాలన్నారు. బిసి కార్పొరేషన్ లకు దామాషా ప్రకారం నిదులు కేటాయించి, స్వయం ఉపాధి కల్పించాలన్నారు. స్థానిక సంస్థలలో కుదించిన రిజర్వేషన్ లు పునరుద్దరించాలన్నారు. అనంతరం బిసి లపై దాడులు తప్పుడు కేసులను నిరసిస్తూ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షాలతో కలిసి బిసిలు సమస్యలపై ఐక్యకార్యాచరణ చేపట్టాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర బిసి ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, గురుమూర్తి,ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, జగదీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర,పి.వి.జి కుమార్, బిసి సంఘం ప్రతినిధులు భీశెట్టి బాబ్జి, విల్లూరి పైడారావు, పూతి కోటేశ్వరరావు, గిరిజ లక్ష్మణరావు, గుర్రం నూకరాజు, గుడాల సత్యనారాయణ, సబ్బి శ్రీనివాసరావు, రాఘవేంద్ర, ఓనం శ్రీనివాస్, ఆడారి కిషోర్ కుమార్, సిపిఐ జిల్లా నాయకులు వై.ఎన్ భద్రం, యాదవ, గవర,వెలమ,సగర, ముదిరాజ్, రజక, నాయి బ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, శాలివాహన, యాత, పద్మశాలి, మేదర, జంగం, శిష్ట కరణాలు, దేవాంగ తదితర సంఘాలు ప్రతినిధులు సాయినాథరావు, భూలోకనాయుడు, రాజబాబు, రమణ, సత్యనారాయణ, మహేష్,గద్దయ్య, పాండురంగారావు, చిన్నారావ్, ఈశ్వర్రావు, మహేంద్ర, త్రినాథ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత.



అనకాపల్లి రూరల్, నవంబర్ 25, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని అక్కిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ తారకరామ కాలనీలో జెడ్పీ హైస్కూల్ నందు పీ ఏ సీ ఎస్ డైరెక్టర్, అక్కిరెడ్డిపాలెం వైయస్సార్సీపి పార్టీ ప్రెసిడెంట్ నారపిన్ని ప్రసాద్ సొంత నిధులతో 10వ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు సుమరు 15 వేల రూపాయలతో పదవ తరగతి పరీక్షలకు ఉపయోగపడేలా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్స్ ఇవ్వడం అందజేశారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యావంతుడైన ప్రసాదు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పీ ఏ సీ ఎస్ చైర్మన్, ఎక్స్ సర్పంచ్ ఎన్ వెంకట్రావు ఆశయాలకు అనుగుణంగా ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉపయోగపడే స్టడీమెటరియల్స్ ఇవ్వడం చాలా సంతోషం అని చెప్పారు. అలాగే అక్కడ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో అనేక నమూనాల ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అభినందించారు. సచివాలయ కన్వీనర్ అమిటి ధనలక్ష్మి, అంజిలిన రాజశేఖర్, పంతం శ్రీనివాస రావు, అక్కిరెడ్డి శ్రీను, బోండా అప్పారావు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువులో ఎల్‌కేజీ చెస్‌లో చిచ్చర పిడుగు నిత్య

### మూడున్నరేళ్ళకే రెండు రికార్డులు - డివైన్ టచ్ స్కూల్ ప్రిన్సి పాల్ నీహా దాస్




-విశాఖపట్నం, నవంబర్ 25, మేజర్ న్యూస్ :చదరంగం క్రీడలో తమ విద్యార్థి నిత్య పసారి చిచ్చర పిడుగు మాదిరిగా విజయాలు సాధించింది అనిడివైన్ టచ్ స్కూల్ ప్రిన్సి పాల్ నీహా దాస్ పేర్కొన్నారు. రామ్ నగర్ లో గల పాఠశాలలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ బాలిక చిన్న వయసులో క్లిష్ట మైన క్రీడ చదరంగంలో రాణించడం విశేషం అన్నారు. తమ పాఠ శాల లో ఈ బాలిక ఎల్ కేజీ చదువుతుంది అన్నారు.విశాఖ చెస్ సంఘం అధ్యక్షుడు విను కోట బాల కృష్ణ, మాట్లాడుతూ, మూడున్నర ఏళ్లకే రెండు రికార్డులు సాధించడం గొప్ప విషయం అన్నారు. వరల్డ్ వైడ్, ఇండియా రికార్డ్స్ బుక్ లో స్థానం దక్కింది అన్నారు. అలాగే, బంగారు పతకాలు కూడా గెలుచుకుంది అన్నారు.పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహం వల్లనే ఇది సాధ్య పడింది. చిన్న వయసులో చదరంగంలో ప్రావీణ్యం ప్రదర్శించడం గొప్ప విషయం అన్నారు. బాలికకోచ్ రవి తేజ, మాట్లాడుతూ, బాలిక గతరెండేళ్లుగా ప్రాక్టీస్ చేస్తుంది అన్నారు. ప్రపంచంలోనే పిన్న వయసు క్రీడాకారిణి అని పేర్కొన్నారు. బాలిక సోదరుడు ని చూసి చదరంగం పట్ల ఆసక్తి పెంచుకుంది అన్నారు. ఏయు వద్ద, ఎండాడ వద్ద జరిగిన రెండు టోర్న మెంట్లలో ఈ బాలిక పాల్గొంది అని గుర్తు చేశారు. మీడియా సమావేశంలో బాలిక తండ్రి మన్మోహన్, తల్లి నిధి , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

